
# కేసులు త్వరితగతిన పరిష్కరించాలి

■ గ్రీవెన్స్‌లో ఎస్పీ రోహిత్ ఆదేశం




**కొత్తగూడెం మే 26 నవభూమి ప్రతినిధి:** గ్రీవెన్స్ డే కార్యక్రమంలో భాగంగా సోమవారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఎస్పీ కార్యాలయానికి వివిధ రకాల సమస్యలతో వచ్చిన బాధితుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. బాధితుల సమస్యల సత్వర పరిష్కారానికి సంబంధిత అధికారులు తక్షణమే విచారణ చేపట్టి బాధితులకు న్యాయం చేకూర్చాలని ఆదేశించారు. జిల్లాలోని పలు పోలీస్ స్టేషన్లలో నమోదైన కేసుల విచారణలో జాప్యం జరగకుండా వీలైనంత త్వరగా పరిష్కరించి బాధితులకు న్యాయం చేకూర్చాలని అధికారులకు ఆదేశించారు.


# నవభూమి



## జిల్లా అనుబంధం

27 మే,2025 మంగళవారం పేజీలు:3

www.epaper.navabhoomi.in


## టేకులపల్లి పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా
# తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు






**టేకులపల్లి మే 26 నవభూమి ప్రతినిధి:** ఎస్పీ రోహిత్ రాజు టేకులపల్లి పోలీస్ స్టేషన్ ను సోమవారం ఆకస్మిక సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. అనంతరం అక్కడ ఉన్న పోలీస్ అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా బాధ్యతగా మెలగాలని సూచించారు. విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే క్రమశిక్షణా చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు.పోలీస్ స్టేషన్లో పనిచేసే అధికారులు సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పోలీస్ స్టేషన్ కు వచ్చిన బాధితుల సమస్యలను అడిగి తెలుసుకుని, సమస్యల పరిష్కారానికి వెంటనే విచారణ చేపట్టి పరిష్కరించే విధంగా కృషి చేయాలని అక్కడ ఉన్న అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో టేకులపల్లి సీఐ సురేష్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# శాస్త్రీయతే మతోన్మాదానికి విరుగుడు

■ ఆచరణలో ప్రతీ ఒక్కరు భౌతిక వాదులే: ఎస్.వీరయ్య,ఎండి అబ్బాస్

■ రాజకీయ శిక్షణా తరగతుల్లో సిపిఎం రాష్ట్ర నాయకులు






**హైద్రాబాద్ / కొత్తగూడెం మే 26 నవభూమి ప్రతినిధులు:** సిపిఎం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రాజకీయ శిక్షణా తరగతులు హైద్రాబాద్ లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఈ నెల 25 నుండి 29 వరకు నిర్వహిస్తున్నారు. జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు ప్రిన్సిపాల్గా వ్యవహరిస్తున్న ఈ తరగతుల్లో రెండో రోజు సోమవారం సాంస్కృతిక రంగంలో సీపీఐ(ఎం) కర్తవ్యాలు అనే అంశంపై రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండీ అబ్బాస్, గతి తార్కిక భౌతిక వాదం అనే అంశం కేంద్ర కమిటీ సభ్యులు ఎస్.వీరయ్య బోధించారు. శాస్త్రీయ భావన పెంపుదల,ప్రత్యామ్నాయ సంస్కృతీ సంప్రదాయాలు ఆచరణతోనే నూతన సమాజం నిర్మితం అవుతుందని అబ్బాస్ అన్నారు.ప్రతీ మనిషి పై కుటుంబం, విద్యావిధానం, సాహిత్యం, మత, కుల, సంస్థలు, చట్టసభలు, రాజకీయాలు, మీడియా ప్రభావితం చేస్తాయని, వీటికి ప్రత్యామ్నాయ మార్క్సిజం భావజాలాన్ని పెంపొందించడం తోనే వర్గ దృక్పథం పెంపొందుతుందని అన్నారు. నిత్యజీవితంలో ప్రతీ మనిషి భౌతిక వాదాన్నే ఆచరణ చేస్తాడని, ఆలోచనలతోనే భావజాలాన్ని ప్రేరేపిస్తాడని ఎస్.వీరయ్య అన్నారు. పరిశోధనకు నిలిచే దే భౌతిక వాదం అని,ఆధారాలు లేని, రుజువు కాని అంశం భావవాదం అన్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య, ఏజే రమేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొక్కెర పాటి పుల్లయ్య, ఎంబి నర్సారెడ్డి, కే బ్రహ్మాచారి, కారం పుల్లయ్య, లిక్కి బాలరాజు, అన్నవరపు సత్యనారాయణ, రేపాకుల శ్రీనివాస్, జిల్లా కమిటీ సభ్యులు ఎస్ఏ నబి, దొడ్డ రవికుమార్, జీలకర్ర పద్మ, భూక్య రమేష్, చిలకమ్మా, సున్నం గంగ, వీర్ల రమేష్, యాస నరేష్, అర్జున్, రాంబాబు, గద్దల శ్రీను, సాంబశివ, మోరంపూడి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఏసీబీ వలలో ఖమ్మం రూరల్
# సబ్ రిజిస్ట్రార్ అరుణ

■ డాక్యుమెంట్ రైటర్ వెంకటేశ్వర రావు అరెస్టు

■ అవినీతి జరిగితే 1064కు సమాచారం ఇవ్వండి అందుబాటులో ఉంటాం: ఏసీబీ డీఎస్పీ వై రమేష్





**ఖమ్మం మే 26 నవభూమి ప్రతినిధి:** ఖమ్మం రూరల్ సబ్ రిజిస్ట్రార్ అరుణ రూ.30 వేల లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు దాడి చేసి పట్టుకున్నారు. ఉమ్మడి జిల్లా ఏసిబి డి ఎస్ పి వై రమేష్ ఆధ్వర్యంలో సోమవారం ఖమ్మం రూరల్ సబ్ రిజిస్టర్ కార్యాలయంలో ఖమ్మంలోని తల్లంపాడు గ్రామంలో 2700 చదరపు గజాల వేల భూమికి భూమి తండ్రి తన కొడుక్కి గిఫ్ట్ డిడ్ చేసేందుకు సబ్ రిజిస్ట్రార్ అరుణ రూ.50 వేల లంచం డిమాండ్ చేశారు. దీంతో బాధితులు ఏసీబీ ని ఆశ్రయించారు. వారి పథకం ప్రకారం రూ.30 వేలకు బేరం కుదుర్చుకున్నారు. ఆ మేరకు రిజిస్ట్రేషన్ పూర్తయ్యాక రూ.30 వేలు మధ్యవర్తి డాక్యుమెంట్ రైటర్ పువ్వుకాయల వెంకటేశ్వర రావు ద్వారా సబ్ రిజిస్ట్రార్ తీసుకుంటుండగా ఏసీబీ డీఎస్పీ వై రమేష్ రెడ్ హ్యాండెడ్ గా దాడి చేసి పట్టుకున్నారు. ఇద్దరు నిందితులను ఏసీబీ ప్రత్యేక న్యాయ స్థానానికి రిమాండ్ కు పంపారు. మీ పని సక్రమం అయితే మేము చేయిస్తాం అవినీతి అధికారుల భరతం పట్టండి టోల్ ఫ్రీ 1064 కు సమాచారం ఇవ్వండి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామన్నారు ఏసీబీ డీఎస్పీ వై రమేష్

## సర్వేయర్ల శిక్షణా తరగతులు
# ప్రారంభించిన కలెక్టర్ జితేష్ వి. పాటిల్

**కొత్తగూడెం మే 26 నవభూమి ప్రతినిధి:** కొత్తగూడెం యూనివర్సిటీ ఆఫ్ మైనింగ్ కళాశాలలో ఏర్పాటుచేసిన లైసెన్సు సర్వేయర్ల శిక్షణ కార్యక్రమాన్ని సోమవారం ఉదయం కలెక్టర్ జితేష్ వి.పాటిల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూభారతి చట్టం లో రిజిస్ట్రేషన్ల ప్రక్రియకు భూమి సర్వే చేయడం కోసం లైసెన్స్ సర్వేయర్లుగా ఎంపికైన 426 మంది అభ్యర్థులకు ఈరోజు నుండి శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఎంపికైన అభ్యర్థులు శిక్షణను సద్వినియోగం చేసుకొని రాణించాలని సూచించారు.ప్రభుత్వ కొత్త భూ రికార్డుల చట్టాన్ని సక్రమంగా అమలు చేయడానికి ఈ శిక్షణ కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. అభ్యర్థులకు మొత్తం 50 రోజుల పని దినాల్లో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. శిక్షణలో భాగంగా అభ్యర్థులను రెండు బ్యాచులుగా విభజించి ఉదయం పూట థియరీ తరగతులు నిర్వహిస్తారని, మధ్యాహ్నం క్షేత్రస్థాయికి తీసుకువెళ్లి సర్వేపై శిక్షణ ఇస్తారని తెలిపారు. శిక్షణ



తరగతులకు హాజరైన అభ్యర్థుల విద్యా అర్హతకు సంబంధించిన ఒరిజినల్ సర్టిఫికెట్లను ప్రత్యేక కౌంటర్ల ద్వారా పరిశీలించారు. అనంతరం కలెక్టర్ అభ్యర్థులకు సర్వేకు సంబంధించిన గొలుసులు, క్రాస్ స్టాఫ్, క్యాలిక్యులేటర్, స్కేల్, పెన్సిల్, నోట్ బుక్స్ తో పాటు స్టడీ మెటీరియల్ కు సంబంధించిన కిట్లను అందించారు. శిక్షణ పూర్తయిన అనంతరం శిక్షణ పొందిన సర్వేయర్లకు లైసెన్సులు జారీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా మైనింగ్ కళాశాల ఏడి శ్రీనివాస్, ఇన్స్పెక్టర్ డి. శ్రీనివాస్, సర్వేయర్ లక్ష్మణ్, మైనింగ్ కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విశ్రాంత విద్యాధికారి చెంచిరెడ్డికి సతీ వియోగం



**సత్తుపల్లి, నవభూమి, మే 26 :** విశ్రాంత మండల విద్యాధికారి పెన్షనర్ల సంఘ నాయకులు వనమారెడ్డి చెంచిరెడ్డి భార్య భారతి (75)సోమవారం మృతి చెందారు. కొంత కాలంగా ఆమె అనారోగ్యంతో బాధపడుతున్నారు. వైద్య సేవలు పొందుతూ ఉదయం మరణించారు. ఇద్దరు సంతానంలో పెద్ద కుమారుడు విజయభాస్కర్ అమెరికాలో ఉంటున్నారు. భారతి మృతి పట్ల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం సంతాపం వ్యక్తం చేసింది.సంఘ నాయకులు బద్రుద్దీన్,రామిశెట్టి సుబ్బారావు, బోడేపూడి బాబు,ఏయస్.ప్రకాశరావు,డి.కృష్ణయ్య,అద్దంకి వెంకటరత్నం,చెలికాని సత్యనారాయణ,బూరుగు దాసు,పూర్ణచంద్రరావు,బజ్జూరి సత్యనారాయణ, బొల్లేపల్లి మధుసూదన రాజు తదితరులు పార్థివ దేహాన్ని సందర్శించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## యువ చైతన్య సైకిల్ యాత్రను జయప్రదం చేయండి



**తల్లాడ, నవభూమి, మే 26:** భారత ప్రజాతంత్ర యువజన సమైక్య ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో చైతన్య శాఖ యాత్రను జయప్రదం చేయండి. జిల్లా ఉపాధ్యక్షుడు సత్తెనపల్లి నరేష్ పిలుపునిచ్చారు. మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో విచ్చలవిడిగా మద్యం గుట్కా డ్రగ్స్ మాదక ద్రవ్యాలను నిషేధించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు యువతకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని. ఖమ్మం జిల్లాలోని మినీ పరిశ్రమలు ఏర్పాటు చేసి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఖమ్మం జిల్లా వ్యాప్తంగా అర్హులైన యువత యువకులకు ఎటువంటి షరతులు లేకుండా యువ వికాస్ లోన్స్ ఇచ్చి ఉపాధి కల్పించాలని. డివైఎఫ్ఐ యువ చైతన్య సైకిల్ యాత్ర సందర్భంగా డిమాండ్ చేస్తున్నారు. ఈ సైకిల్ యాత్ర 1 వ తేదీన తల్లాడ మండలంలోకి వస్తున్న యువ చైతన్య సైకిల్ యాత్రను జయప్రదం చేయాలని తల్లాడ మండలంలో ఉన్న యువతీ యువకులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

## ఎరువులు, విత్తనాలు సకాలంలో అందించాలి



**టేకులపల్లి మే 26 నవభూమి ప్రతినిధి:** రైతులకు సకాలంలో ఎరువులు, నాణ్యమైన విత్తనాలు అందించాలని డిమాండ్ చేస్తూ అఖిలభారత రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఉప్పర బోయిన రామ్మూర్తి, కొమరం సత్యనారాయణ మాట్లాడుతూ మార్కెట్లోకి నకిలీ విత్తనాలు రాకుండా చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు ఆరు గ్యారెంటీలను తక్షణమే అమలు చేయాలని, రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర ఇవ్వాలని, రెండు లక్షల రుణమాఫీ, రైతుబంధు, పోడు భూములకు పట్టాలు తక్షణం ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని తహసిల్దార్ ముత్తయ్యకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు బుర్ర బుచ్చమ్మ, మంగ, వెంకటమ్మ, రమ, మౌనిక, శ్రీను, వెంకన్న, ధనుంజయ, సుమన్, గుగ్గిల పాపారావు పాల్గొన్నారు.

# ముగిసిన రైతు సంఘం జిల్లా మహాసభలు

### ■ జిల్లా అధ్యక్ష కార్యదర్శులుగా బుర్ర వెంకన్న, అమర్లపుడి రాము

**దమ్మపేట మే 26 నవభూమి:** అఖిలభారత ఐక్య రైతు సంఘం జిల్లా ప్రథమ మహాసభలు 150 మంది ప్రతినిధులతో విజయవంతంగా నిర్వహించుకోవడం జరిగి. అనంతరం సభ 24 మందితో జిల్లా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని సంఘం నాయకులు తెలిపారు. సంఘం గౌరవ అధ్యక్షులుగా కంగాల కల్లయ్య, అధ్యక్షులుగా బుర్ర వెంకన్న, ఉపాధ్యక్షుడిగా కల్లూరి కిషోర్, ప్రధాన కార్యదర్శిగా అమర్లపూడి రాము, సహాయ కార్యదర్శిగా భానోత్ ధర్మ, కోశాధికారిగా మాచర్ల సత్యం తో పాటు మరో19 మందిని మహాసభ ఏకగ్రీవంగా ఎన్నుకోవటం జరిగిందని అఖిలభారత ఐక్య రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి ప్రభాకర్ ప్రకటించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి అమర్లపూడి రాము మాట్లాడుతూ జిల్లాలో రైతుల సాగు భూములకు సాగు నీరు అందించాలని, పెండింగ్ లో ఉన్న ప్రాజెక్టు లను వెంటనే పూర్తి చేయాలని, సీతారామ ప్రాజెక్టు పాత డిజైన్ ప్రకారం పూర్తి చేసి సాగునీరు అందించాలని, కేంద్ర ప్రభుత్వం రైతులు పండించిన పంటలకు ఎం ఎస్ పి గ్యారెంటీ చట్టం తీసుకురావాలని, స్వామినాథన్ కమిషన్ సిఫారసు అమలు చేయాలని అన్నారు. పత్తి రైతులకు క్రెడిట్ కార్డులు ఇచ్చి వారికి ఉచిత వైద్య సౌకర్యం కల్పించాలని, కౌలు రైతుల సమస్యలు పరిష్కరించి వారికి ప్రభుత్వం అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని, సన్న, చిన్న కారు రైతులకు



విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు, వ్యవసాయ పనిముట్లు ఉచితంగా వెంటనే అందించాలని, మార్కెట్లో నకిలీ విత్తనాలు పురుగుమందు అమ్ముతున్న దళారీలను అరికట్టాలని, పోడు భూములు సాగు చేసుకుంటున్న గిరిజన, గిరిజనేతర పేదలకు పట్టాలు ఇవ్వాలని, వారిపై ఫారెస్ట్ అధికారులు కొనసాగిస్తున్న దాడులు నిలిపివేయాలని, వారిపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని, దమ్మపేట మండలంలో మామిడి మొక్కల నర్సరీలు సాగు చేస్తున్న రైతులకు ప్రభుత్వం ఉచితంగా కరెంటు ఇవ్వాలని, రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మక%శీ%గ ప్రచారం చేస్తున్న పామాయిల్ రైతుల సమస్యలు పరిష్కరించాలని మొక్కల పంపకంలో జరుగుతున్న అవినీతిని అరికట్టాలని, ప్రాజెక్టుల కింద భూములు కోల్పోతున్న రైతులకు జీవో 2013 ప్రకారం నష్టపరిహారం ఇవ్వాలని మహాసభలలో తీర్మానం చేయడం జరిగిందని వారు తెలిపారు. ఈ మహాసభలకు సహకరించిన మండల రైతాంగానికి, ప్రజలకు, సానుభూతిపరులకు, వ్యాపార వర్గాలవారికి, మీడియా మిత్రులకు అభినందనలు తెలియజేశారు.

## మాస్‌లైన్ ఆందోళన ఫలితంగా ఏజెన్సీకి ఆర్టీసీ బస్సు

# మిగతా అన్ని గ్రామాలకు బస్సులు నడపాలి

### ■ మాస్ లైన్ ప్రజాపంథా రాష్ట్ర నాయకురాలు చంద్ర అరుణ







**ఇల్లెందు రూరల్ మే 26 నవభూమి ప్రతినిధి:** సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా అనుబంధ సంస్థ ప్రగతిశీల మహిళా సంఘం, ప్రగతిశీల యువజన సంఘం (పివైఎల్) ఆధ్వర్యంలో పల్లెలకు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని దశలవారీగా ఆందోళన నిర్వహించడం జరిగింది. మాస్ లైన్ అనుబంధ సంస్థ ఉద్యమ ఫలితంగా నేడు ఏజెన్సీలోకి ఆర్టీసీ సౌకర్యం కలిగిందని ఆ పార్టీ నేతలు సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ రాష్ట్ర నాయకురాలు చంద్ర అరుణ, నాయిని రాజు, ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టి యు సి) జిల్లా ప్రధాన కార్యదర్శి యాకుబ్ షావలి, ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు ఎదలపల్లి సావిత్రి, ప్రగతిశీల యువజన సంఘం కార్యదర్శి వాంకుడోతు అజయ్, జిల్లా అధ్యక్షులు ధరావతు దేవ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. గుండాల మండలంలోని విసిరి వేయబడ్డ శెట్టిపల్లి గ్రామానికి సోమవారం ఆర్టీసీ బస్సు వెళ్లడంతోటి ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని వారి పేర్కొన్నారు. ఇంకా ధర్మాపురం, ధర్మారం తండా, మాదారం చీమలపాడు, రాగభోయినగూడెం, ఎల్లన్న నగర్, ఇంకా తదితరి గ్రామాలకు పల్లె వెలుగు బస్సు సర్వీసును ఏర్పాటు చేయాలని వారి డిమాండ్ చేశారు. లేని పక్షంలో మరల ఉద్యమానికి పూనుకుంటామని హెచ్చరించారు

# సారపాక ఐటీసి యాజమాన్యంపై కార్మికుల నిరసన

### ■ గేటు మీటింగ్ కార్యక్రమంలో పాల్గొన్న కార్మికులు

**బూర్గంపాడు మే 26 నవభూమి:** బూర్గంపాడు మండలం సారపాక లోని ఐటీసీ కర్మాగారంలో సోమవారం నాడు అన్ని షిఫ్ట్ లల్లో ఐఎన్టీయూసీ మిత్రపక్షాల ఆధ్వర్యంలో ఐటీసీ పిఎస్పీడీపీ కర్మాగారంలో పెండింగ్ సమస్యలపై యాజమాన్యాన్ని మరియు రికగ్నైసేడ్ యూనియన్ని ప్రశ్నిస్తూ గేటు మీటింగ్ నిర్వహించారు కార్మికులు భారీ సంఖ్యలో పాల్గొన్న ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టి యు సి అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గోనె రామారావు, యారం పిచ్చిరెడ్డి మాట్లాడుతూ ఉద్యోగాల భర్తీ వెంటనే పూర్తి చేయాలని, పెండింగ్ లో ఉన్న ప్రామోషన్ ప్రక్రియ పూర్తి చేయాలని, 13వ వేతన ఒప్పందంలోని పెండింగ్ సమస్యలు వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ గుర్తింపు యూనియన్ ఆగడాలు రోజుకు రోజు శృతిమించిపోతున్నాయన్నారు. 13వ వేతన ఒప్పందం ఇన్ టైం అగ్రిమెంట్ అని చెప్పి ప్రస్తుత గుర్తింపు కార్మిక సంఘం వేతన ఒప్పంద కాలం 4 సంవత్సరాలు పూర్తి కావస్తున్నప్పటికీ ఒప్పందంలో రాసుకున్న సమస్యలు ఇప్పటికీ పరిష్కరించకపోవటానికి యాజమాన్యం గుర్తింపు సంఘం మధ్య చీకటి ఒప్పందాలే కారణమన్నారు. అనంతరం నిరసనగా ఐటిసి అడ్మిన్ బ్లాక్ ముందు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని గుర్తింపు సంఘానికి మరియు యాజమాన్యానికి వ్యతిరేకంగా భారీ నినామాలతో నిరసన తెలియజేశారు. అదేవిధంగా రాసుకున్నటువంటి ఎన్నో




సమస్యలు పెండింగ్లో ఉన్నాయని అవన్నీ త్వరితగతంగా పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. కార్మికుల నివాసానికి నూతన క్వార్టర్స్ నిర్మాణం. ప్రస్తుతం ఖాళీగా ఉన్న పాత కోటర్స్ కి కౌన్సిలింగ్ చేసి కార్మికులకు ఇప్పించాలని, ఇలా పెండింగ్ సమస్యలు చాలా ఉన్నాయని, త్వరగా పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టి యూ సి మిత్రపక్షాల నాయకులు, కార్యవర్గ సభ్యులు, కార్మికులు పాల్గొన్నారు

## శోభారానికి నివాళులర్పించిన జర్నలిస్టులు, రాజకీయ నాయకులు వ్యాపారవేత్తలు


**తల్లాడ, నవభూమి, మే 26:** తల్లాడ మండలం మల్లారం గ్రామానికి చెందిన ఆంధ్రప్రభ సీనియర్ జర్నలిస్ట్ దాసరి శ్రీనివాసరావు సతీమణి శోభారాణి (47 )గుండెపోటుతో ఆదివారం రాత్రి మృతి చెందినారు. ఈ విషయం తెలుసుకున్న ఇద పార్టీ నాయకులు జర్నలిస్టులు వ్యాపారవేత్తలు సోమవారం తల్లాడ మండలం మల్లారం గ్రామంలోని నివాసం వద్ద మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తల్లాడ సీనియర్ జర్నలిస్టు లు గుడిపల్లి నారాయణ, దుగ్గిదేవర అజయ్ కుమార్, ఎండి బహుదూర్, ఎండి ముస్తఫా, గుడ్ల బాబురావు, దేవబతిని సీతారాములు, మోదుగు జయరాజ్, షేక్ మహారాజ్, నారు పోగు ప్రసాద్, ఇశ్రాయేలు, జీ నరసరావు, ప్రేమ్ కుమార్, చలపతి గౌడ్, పూల హనుమంతరావు. తదితరులు నివాళులర్పించారు. అదేవిధంగా తదితర పార్టీ నాయకులు, వ్యాపారవేత్తలు, లైన్స్ క్లబ్ ప్రతినిధులు, ఆమెకు కడసారి నివాళులర్పించి అంతిమయాత్రలో







## ప్రజాస్వామ్యంలో ఇది దారుణం: మాజీ ఎమ్మెల్యే వనమా




**కొత్తగూడెం మే 26 నవభూమి ప్రతినిధి:** సిరిసిల్లలో ఎమ్మెల్యే కేటీఆర్ క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులు రేవంత్ రెడ్డి ఫోటో పెట్టాలంటూ వచ్చి దాడికి తెగబడ్డ ఘటనను మాజీ ఎమ్మెల్యే, బి ఆర్ ఎస్ నాయకులు వనమా వెంకటేశ్వరరావు తీవ్రంగా ఖండించారు. ఈ దుశ్చర్యను అడ్డుకునేందుకు వెళ్లిన బీఆర్ఎస్ నాయకులపై పోలీసుల లాఠీ ఛార్జ్ దారుణమైన చర్య, ఇది పోలీసులు నియంత్రణ కోల్పోయారనడానికి సంకేతం మాత్రమే కాదు, ప్రజాస్వామ్య పరిరక్షణకు ముప్పు తెస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. కేటీఆర్ క్యాంప్ కార్యాలయంలో ఎవరి ఫోటో పెడతామన్నది వ్యక్తిగత, రాజకీయ నిర్ణయం. ప్రజాస్వామ్యంలో ఇది హక్కు. దానిపై అడ్డంగా దాడులు చేయడం, పోలీసులే నాయకులను బూతులు తిట్టిస్తూ చితకబాదడం సభ్యసమాజం తలదించుకునే పని అని ఎద్దేవా చేశారు. ఈ కుట్ర రాజకీయాలకు కాంగ్రెస్ పార్టీ తప్పక మూల్యం చెల్లించాలి, చెల్లించాల్సిందనన్నారు

# ఓ యువత మేలుకో..గంజాయి మానుకో

■ బూర్గంపాడు మండలంలో మాదకద్రవ్యాల మత్తులో యువత





**శనగ మల్లేష్ / బూర్గంపాడు మే 26 నవభూమి:** బూర్గంపాడు మండల పరిధిలో రోజురోజుకు యువత మాదకద్రవ్యాలకు అలవాటు పడుతున్నట్టు తెలుస్తుంది. చిన్న వయసులోనే యువతలో మాదకద్రవ్య దుర్వినియోగం యొక్క పరిణామాలు భవిష్యత్ తరానికి చాలా ముప్పు వాటిల్లుతుంది. విద్యా పరమైన ఇబ్బందులు, ఆరోగ్య సంబంధిత సమస్యలు, మానసిక సమస్యలు తోటి వారితో సంబంధాలు, కుటుంబాల్లో సహవాసము లేకపోవడం అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారు. మాదకద్రవ్యాల ప్రభావం సమాజంపై మాదకద్రవ్య దుర్వినియోగం వలన యువత చెడు మార్గంలో వెళ్లే అవకాశం చాలా వరకు ఉన్నాయి. దొంగతనం అక్రమ రవాణా హింస వంటి చట్ట విరుద్ధమైన కార్యకలాపాలలో పాల్గొని వారి పతనాన్ని కొనసాగించడానికి కారణం అవుతారు. వీటి వలన తమ భవిష్యత్తును నష్టం చేసుకుంటున్నారు. యువత మాదక ద్రవ్యాలను ఎందుకు ఉపయోగిస్తున్నారు. కొంతమేరకు తల్లిదండ్రుల ప్రభావం వారిపై పడే అవకాశం ఉంటుంది. తల్లిదండ్రులు గొడవలు పడటం అక్రమ సంబంధాలు గురికావడం, విడాకులు వంటి పరిస్థితులను ఎదురుకోవడానికి మరియు చెడు సహవాసాలు వీటి వలన యువత మత్తు పదార్థాలకు అలవాటుపడే అవకాశం ఉంది. యుక్త వయసు పిల్లలలో విపరీతమైన ఉత్సాహం ఉంటుంది. పలు రకాల స్నేహాలు చేయాలని వారి మనసు అరాటపడుతుంది. అప్పుడు వారు మత్తు పదార్థాల ప్రభావంలో పడే అవకాశం మరియు వాటి వైపు నడిపించే ప్రమాదం ఉంది. మొదటిగా సరదాగా ప్రారంభమై అది తరువాత వ్యసనంగా మారుతుంది. ఈ మత్తు పదార్థాలను సేవించడం ద్వారా తరువాత హుషారుగా ఉత్తేజంగా ఉన్నట్టు అనిపిస్తుంది. అది కొద్దిసేపు వరకే ఉంటుంది. దానితో మళ్లీ మళ్లీ మత్తు పదార్థాలను తీసుకోవాలనిపిస్తుంది. ఇలా క్రమంగా ఒక వ్యక్తి వాటికి బానిసగా అయిపోతుంటాడు. దానివల్ల ఆరోగ్య ఆర్థిక సమస్యలు వస్తాయి. చివరకు మాదకద్రవ్య పదార్థాల వలన వారి జీవితాన్ని వారే నాశనము చేసుకుంటున్నారు. వీటిని అరికట్టాలి అంటే సమాజంలో అందరిపై బాధ్యత ఉంటుంది. యువత భవిష్యత్తు ఉద్దేశించి మాదకద్రవ్యాలపై మత్తుపదార్థాలపై యువకులకు అవగాహన సదస్సు లాంటిది పోలీస్ వారు ఏర్పాటు చేసి యువతను చెడు మార్గంలో వెళ్లకుండా వెళ్లే అవకాశం కొంతమేరకు ఉంటుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. దేశ భవిష్యత్తు యువత చేతిలోనే ఉంది అంటారు అందరూ... కాబట్టి ఆ యువతను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది. యువత చెడు వైపు వెళ్లకుండా చెడు వ్యసనాలకు అలవాటు కాకుండా బానిస కాకుండా చూడాల్సిన బాధ్యత కుటుంబ సభ్యులకు స్నేహితులకు అందరికీ ఉంటుంది. దేశం బాగుండాలి అంటే యువత సక్రమమైన మార్గంలో నడవాలి. ఓ యువత మేలుకో, నీ జీవిత ప్రయాణం ఎక్కడికి వెళుతుందో తెలుసుకో, నీ జీవితం నీ చేతిలోనే ఉంది. మత్తు పదార్థాలకు అలవాటు పడి జీవితాన్ని నాశనం చేసుకుంటావో వాటి నుంచి విడిపించబడి జీవితాన్ని బంగారు బాటలో నడిపించుకుంటావో ఆలోచించుకో ఓ యువత.

## శెట్టుపల్లికి ఆర్టీసీ బస్ సర్వీస్‌ను ప్రారంభించిన

# పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

■ ఎమ్మెల్యే పాయంకి ఘన స్వాగతం పలికిన గ్రామ ప్రజలు

■ కల్యాణలక్ష్మీ చెక్కులు లబ్దిదారులకు అందజేసిన ఎమ్మెల్యే

**గుండాల మే 26 నవభూమి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లెందు, కొమరారం నుండి గుండాల మండల కేంద్రానికి వయా శెట్టిపల్లి, శెంబునిగూడెం గ్రామ పంచాయతీ మీదుగా నూతన ఆర్టీసీ బస్సు సర్వీస్ ని రిబ్బన్ కట్ చేసి జెండా ఊపి ప్రారంభించిన పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు. అనంతరం ప్రయాణికులతో కొమరారం నుండి గుండాల వరకు బస్సులో ప్రయాణించి లింగాపురం పోతురాజు గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు బస్సు ప్రయాణికులతో ఆప్యాయతగా మాట్లాడి పలు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే పాయం మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారంగా కొమరారం నుండి శెట్టిపల్లి వరకు బస్ సర్వీసును తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తో మాట్లాడి ఈ ప్రాంతానికి బస్ సర్వీసును ఏర్పాటు చేశామని ఈ రోజున గుండాల మండల ప్రజల సమక్షంలో బస్ సర్వీస్ ను ప్రారంభించుకోవడం చాలా సంతోషకరమని తెలియజేశారు. బస్సు ప్రయాణించే రోడ్డు మార్గంలో గ్రామస్తులు ఎమ్మెల్యే ని స్వాగతిస్తూ పూలమాలలతో వారి అభిమానాన్ని చాటుకున్నారు. ఎన్నో ఏళ్ల కలను నెరవేర్చి పినపాక నియోజకవర్గ అభివృద్ధికై కృషి చేస్తున్న ప్రజా నాయకుడు ఎమ్మెల్యే పాయం అని గుండాల మండల ప్రజలు అభినందించారు. ఈ యొక్క కార్యక్రమానికి ఆర్టీసీ అధికారులు, ప్రభుత్వ అధికారులు, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తరుణ్ రెడ్డి, గుండాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ముత్యమాచారి, మాజీ ఎంపీపీ చాట్ల పద్మ, పొంగులేటి పాయం యువసేన మండల కోఆర్డినేటర్ ఖదీర్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు అశోక్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, యువజన నాయకులు, కార్యకర్తలు, మహిళ నాయకులు, తదితరులు పాల్గొన్నారు









## ఆర్యవైశ్య మహాసభ జిల్లా ఉపాధ్యక్షుడిగా కంభంపాటి



**ఏన్కూర్, నవభూమి, మే 26 :** ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ జిల్లా ఉపాధ్యక్షుడిగా ఏనుకూరు కి చెందిన కంభంపాటి శ్రీనివాసరావు నియమితులయ్యారు. ఈ మేరకు ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షుడు పసుమర్తి చంద్రరావు నియామక చేసినట్లు ఆదేశాలు పంపారు. జూన్ ఎనిమిదో తేదీన కల్లూరు లో జరిగే జిల్లా ఆర్యవైశ్య మహాసభ ప్రమాణస్వీకారం లో బాధ్యతలు చేపట్టనున్నట్టు శ్రీనివాసరావు తెలిపారు. గతంలో కంభంపాటి శ్రీనివాసరావు జిల్లా కౌన్సిల్ మెంబర్ నాలుగు సార్లు, స్టేట్ కౌన్సిల్ మెంబర్ గా పని చేశారు. ఏనుకూరు ఆర్యవైశ్య కళ్యాణ మండపం అధ్యక్షునిగా పనిచేసిన శ్రీనివాసరావుకు జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షుడిగా నియమించడం పట్ల జిల్లా అధ్యక్షుడు పసుమర్తి చంద్రరావుకు, రాష్ట్ర ఆర్యవైశ్య సంఘం నాయకులు, దోసపాటి వెంకటేశ్వరరావుకు వనమా విశ్వేశ్వరరావుకు, కృతజ్ఞతలు తెలిపారు. సంఘం అభివృద్ధి కోసం తన శాయశక్తులకు చేస్తానని ఈ సందర్భంగా శ్రీనివాసరావు తెలియజేశారు.

## ఆపరేషన్ కగార్ ఆపివేయాలి



**గుండాల మే 26 నవభూమి:** ఆపరేషన్ కగార్ ఆపివేయాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ సబ్ డివిజన్ నాయకులు గులోత్ రామచందర్ అన్నారు. ఆదివాసులపై జరుగుతున్న దాడులను, కగార్ ఆపరేషన్ ఆపాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఆపరేషన్ కగార్ పేరుతో ఆదివాసీలను కకావికలం చేస్తున్న పాలకులపై ప్రతిఘటన తప్పదని అన్నారు. నంబాల కేశవరావు, మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ నాయకుల శవాన్ని కుటుంబ సభ్యులకు అప్పజప్పాలని అన్నారు. ఈ దేశంలో ప్రజలు ప్రజాస్వామిక వాదులు ప్రజా సంఘాలు మేధావులు ఆదివాసీలకు అండగ నిలవాలని కోరారు.

## కోడవటంచ కిన్నెరసాని వాగుపై హై లెవెల్ వంతెన నిర్మించాలని ఎమ్మెల్యేకి వినతి



**గుండాల మే 26 నవభూమి:** కోడవటంచ గ్రామం వద్ద కిన్నెరసాని (ఏడు మేలుకల వాగు) పై ఉన్న లో లెవల్ వంతెన పై ఐ లెవెల్ వంతెన నిర్మించాలని సోమవారం గుండాల మండల పర్యటనకు విచ్చేసిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కి సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు పర్శక రవి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు పర్శిక రవి మాట్లాడుతూ వర్షాకాలం వస్తుందంటే కొడవటంచ, పాలగుడెం, నాగారం గ్రామాల ప్రజలకు ఎప్పుడు వర్షం పడుతుందో ఎప్పుడు కిన్నెరసాని వాగు వస్తుందని భయాందోళనతో ఉన్నారని, గర్భిణీ స్త్రీలు, వృద్ధులు, అనారోగ్యంతో బాధపడేవారు చాలా ఇబ్బందులు పడుతున్నారని, తక్షణమే కిన్నెరసాని లో లెవెల్ వంతెనపై హై లెవెల్ వంతెన నిర్మించాలని, కొడవటంచ గ్రామంలో హెల్త్ సబ్ సెంటర్ ఏర్పాటు చేయాలని, ఏడు మేలుకల వాగు చేక్ డ్యాం పై వేసిన ఇసుక మేటలను తొలగించి కోడవటంచ, నాగారం, పాలగూడెం గ్రామాల రైతులకు సాగునీరు అందించాలని, ఈ మూడు గ్రామాల్లో ఉన్న అంతర్గత రోడ్లకు సిసి రోడ్లు మంజూరు చేయాలని స్థానిక ఎమ్మెల్యే ని కోరారు. ఎమ్మెల్యే స్పందిస్తూ తక్షణమే ఈ సమస్యలు పరిష్కరిస్తానని త్వరలో కోడవటంచ, నాగారం, పాలగూడెం గ్రామాలు పర్యటిస్తానని హామీ ఇచ్చారు.

# 30న ఆపరేషన్ కగార్‌కు వ్యతిరేకంగా గుండాలలో నిరసన

**గుండాల మే 26 నవభూమి:** మధ్య భారతం లోని ఛత్తీస్ గడ్ రాష్ట్రంలో సహజ వనరులను కొల్లగొట్టడానికి అడ్డుపడుతున్న ఆదివాసులను వారికి అండగా నిలుస్తున్న మావోయిస్టులను నిర్మూలించడానికి బహిరంగ ముహూర్తాలు పెడుతున్న కేంద్ర ప్రభుత్వ పెద్దలు మోదీ-అమిత్ షాలు, నంభాల కేశవరావు హత్యపై హర్షా ద్వానాలు వ్యక్తం చేయడం ఎంతో శోచనీయం అని తుడుందెబ్బ నాయకులు అన్నారు. బ్రిటిష్ సామ్రాజ్యవాదులతో 200 సంవత్సరాల క్రితం పోరాటం ప్రారంభించిన ఆదివాసులకు అండగా నిలబడ్డ అల్లూరి సీతారామరాజు లాంటి వాళ్ళను సైతం తెల్లదొరలు దేశద్రోహులుగా, రాజ ద్రోహులుగా చిత్రించారు. ఆదివాసుల స్వతంత్ర పరిపాలనా వ్యవస్థను కుప్పకూల్చిన బ్రిటిష్ వలస పాలకుల నుండి విముక్తి పొందామంటున్నారు మన పాలకులు. మన రాజ్యాంగం 5,6 వ షెడ్యూల్ల ద్వారా ఆదివాసి ప్రాంతాలకు,నివాసాలకు,జన సమూహాలకు పలు రక్షణలు కల్పించింది. పలు చట్టాలతో పాటు,ప్రత్యేక అధికారాలనిచ్చింది. 2024 జనవరిలో కేంద్ర- రాష్ట్ర ప్రభుత్వాలు ప్రారంభించిన ఆపరేషన్ కగార్ ద్వార లక్షలాది ఎకరాల్లో సాయుధ బలగాల శిబిరాలు ఏర్పడి అడవులలో స్వతంత్ర జీవనం సాగించే ఆదివాసులను బలవంతంగా క్యాంపులకు తరలిస్తున్నారు. వినని గ్రామాలపై దాడులు, బెదిరింపులు,చివరకు బాంబుల దాడులు చేస్తూ జన జీవితాన్ని అల్లకల్లోల పరుస్తున్నారని వార్తలొస్తున్నాయి. వందలాది మంది ఆదివాసులు, మావోయిస్టులు మరణిస్తున్నారు. ఈ విధ్వంసకాండ ప్రపంచానికి తెలియకుండా మీడియా పైన అనేక ఆంక్షలు ప్రకటిస్తున్నారు. దీనికి పరాకాష్టగానే సి.పి.ఐ(మావోయిస్టు) ఆల్ ఇండియా ప్రధాన కార్యదర్శి కామ్రేడ్



నంబాల కేశవరావు ఆయనతో పాటు మరో 27 మందిని ఎన్ కౌంటర్ పేర పట్టుకొని మట్టు పెట్టారని అనేక వార్తలు వెలువడుతున్నాయి. అందుకే ఆపరేషన్ కగార్ ప్రారంభించిన 2024 జనవరి నుండి అన్ని సంఘటనలపై, హత్యలపై సుప్రీంకోర్టు జోక్యం చేసుకొని స్వతంత్ర న్యాయ విచారణకు ఆదేశించాలని కోరారు. ఈ హత్యలను తీవ్రంగా ఖండిస్తూ ఆపరేషన్ కగార్ ను నిలిపివేసి, మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని డిమాండ్ చేస్తూ ఆందోళన బాట పట్టాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈనెల 30న ఆపరేషన్ కగార్ కు వ్యతిరేకంగా జరిగే నిరసన ప్రదర్శనలో పాల్గొనాల్సిందిగా తుడుందెబ్బ, రైతుకూలి సంఘం నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రైతుకూలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మోకాళ్ళ సమ్మయ, తుడుందెబ్బ రాష్ట్ర కన్వీనర్ కోడెం వెంకటేశ్వర్లు, తుడుందెబ్బ రాష్ట్ర నాయకులు ముక్తి రాజు, తాటి మధు, గుమ్మడి రామకుమార్, రైతుకూలి నాయకుడు బొమ్మేర్ల లాలయ్య తదితర నాయకులు పాల్గొన్నారు.

# రైతు శ్రేయస్సే రాష్ట్ర ప్రభుత్వ ఏకైక ధ్యేయం

■ **ఇల్లందు ఎమ్మెల్యే కనకయ్య**

**గార్ల, నవభూమి,మే 26:** రైతు శ్రేయస్సే యే రాష్ట్ర ప్రభుత్వ ఏకైక ధ్యేయమని, రైతులు, పేద ప్రజల సంక్షేమాన్ని కోరి ప్రభుత్వం అందిస్తున్న సహకారాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యుడు కోరం కనకయ్య అన్నారు. సోమవారం గార్ల సొసైటీ కార్యాలయం లో రాష్ట్ర ప్రభుత్వం సరఫరా చేసిన పచ్చి రొట్ట విత్తనాలను రైతులకు సబ్సిడీ పై పంపిణీ చెయడం తో పాటు ప్రభుత్వం మంజూరు చేసిన కల్యాణ లక్ష్మి, షాదీముబారక్, సి ఎం ఆర్ ఎఫ్ చెక్కులను లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన నాటి నుండి రైతులకు, పేదలకు అండగా నిలిచిందని, ఏ అవాంతరాలు ఎదురైనా రైతులకు రుణాల మాఫీ, పంట భీమా, బోనస్ అందిస్తుందని, ఆర్థిక సమస్యలతో సతమతమవుతున్న పేదలకు వైద్యం సహాయానికి నిధులు విడుదల చేస్తుందన్నారు. కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ పథకాలు ఆడపిల్లలల తల్లిదండ్రులకు వరం లాంటిదని, వివాహం జరిగిన వెంటనే ప్రభుత్వ పరంగా సహకారాన్ని అందిస్తుదన్నారు. గత ప్రభుత్వం హయాంలో పేదలకు జరిగిన అన్యాయాన్ని గుర్తించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదలను అన్ని రకాలుగా



ఆదుకోవాలనే సదుద్దేశంతో ఏన్నో బృహత్తరమైన పథకాలకు రూపకల్పన చేసి అమలు చేస్తున్నారని కనకయ్య అన్నారు. ప్రజా సంక్షేమాన్ని కోరే రాష్ట్ర ప్రభుత్వానికి ప్రజలు సంపూర్ణ సహకారాన్ని అందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గార్ల సొసైటీ చైర్మన్ వడ్లమూడి దుర్గా ప్రసాద్, వ్యవసాయ శాఖ ఏ డి ఏ శ్రీనివాస రావు,గార్ల తహశీల్దార్ శారద, ఎంపిడిఓ మంగమ్మ, మండల వ్యవసాయ శాఖాధికారి కె రామారావు, గార్ల సొసైటీ సిఈఓ సింగు వెంకటేశ్వర్లు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, మండల మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన సరస్వతి పుష్కరాలు - చివరి రోజు భక్తుల రద్దీ





**కాటారం,మే 26 నవభూమి ప్రతినిధి:**జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరం లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా నిర్వహిస్తున్న సరస్వతి పుష్కరాలు సోమవారం రాత్రి హారతి కార్యక్రమం తో ముగిశాయి. చివరి రోజు సోమవారం రోజున భక్తుల రద్దీ అధికంగా ఉంది. తేది. 15/05/2025 రోజున ప్రారంభమైన సరస్వతి పుష్కరాలు తేది. 26/05/2025 వరకు 12 రోజులు అంగరంగ వైభవంగా జరిగాయి. ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు ఇక్కడే ఉంటూ ప్రతి రోజూ పుష్కరాలను పర్యవేక్షిస్తూ,అధికారులకు సూచనలు చేస్తూ సరస్వతి పుష్కరాలను విజయవంతం అయ్యేలా కృషి చేసారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ,జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే లు ప్రతి రోజూ బైక్ పై,పడవలలో, కాలి నడకతో తిరుగుతూ భక్తులకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా పలు శాఖల అధికారులను ఆదేశిస్తూ పుష్కరాలను విజయవంతం చేసారు. ట్రాఫిక్ జామ్ విషయంలో కూడా పోలీస్ అధికారులు నానా తిప్పలు పడ్డారు. చిదురుమోదురు సంఘటనలు మినహా సరస్వతి పుష్కరాలు విజయవంతంగా ముగిశాయి. పలు సేవా సంస్థలు పుష్కర భక్తులకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించి లక్షల మంది భక్తులకు భోజన సదుపాయం కల్పించారు. అన్ని శాఖల అధికారులు సమిష్టిగా,సమన్వయంతో పని చేసారు. శని,ఆదివారాలు మాత్రం ట్రాఫిక్ జామ్ కావడంతో భక్తులు చాలా ఇబ్బందులు పడ్డారు. అధికారుల పై ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలోని వివిధ రాష్ట్రాల నుండి రోజుకు రెండు లక్షల మంది భక్తులు త్రివేణి సంగమంలో పవిత్ర స్నానాలు ఆచరించారు. అధికారులు అంచనా వేశారు. దేవాలయంలో కూడా దర్శనానికి భక్తులకు ఎలాంటి సమస్యలు ఏర్పడకుండా దేవాలయ అధికారులు తగు ఏర్పాట్లు చేశారు. రవాణా విషయంలో ఆర్టీసీ ప్రతి డిపో నుండి బస్ లను నడిపి భక్తులకు రవాణా సౌకర్యం కల్పించారు. సింగరేణి సంస్థ ఆద్వర్యంలో కూడా కొత్త బస్ స్టాండ్ నుండి పుష్కర ఘాట్ వరకు ఉచిత బస్ సౌకర్యం కల్పించి భక్తులకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా చేసారు. ఈ సరస్వతి పుష్కరాలలో ఎంపీ ల,ఎమ్మెల్యేలు,సెలబ్రిటీలు, గవర్నర్ లు,రాష్ట్ర,జిల్లా అధికారులు,పలు రాజకీయ పార్టీల నాయకులు,కేంద్ర మంత్రులు,రాష్ట్ర మంత్రులు,పలు శాఖల అధికారులు,వివిధ రాష్ట్రాల నుండి భక్తులు పుష్కర స్నానం ఆచరించి, శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దర్శనం చేసుకున్నారు.

# జక్కంపూడి కృష్ణమూర్తి విగ్రహ ఆవరణలో, ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణీ జక్కంపూడి కిషోర్

**తల్లాడ, నవభూమి,, మే 26:** తల్లాడ మండలం బిల్లుపాడు గ్రామంలో మంత్రుల ఎమ్మెల్యేల ఫ్లెక్సీలకు పాలాభిషేకం. సోమవారం జక్కంపూడి కిషోర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇల్లు పట్టాల అర్హులైన అందరికీ ఇందిరమ్మ ఇల్లు పట్టాలు పంపిణీ జరిగిందని, బిల్లుపాడు గ్రామానికి జుక్కుల లక్ష్మయ్య కి అర్హులైన పేదలకు ఇల్లు పట్టాలు పంపిణీ చేసిన, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మంత్రుల ఎమ్మెల్యేల ఫ్లెక్సీలకు పాలాభిషేకం చేయటం జరిగింది. ఇంతటి మంచి కార్యక్రమాన్ని పెద్ద ఎత్తులో విజయవంతం చేసిన మండల కాంగ్రెస్ పార్టీ, దీవెన కృష్ణయ్య, జక్కంపూడి రమేష్, సామినేని రామ్ అప్పారావు, బెగ్ నాగుల్ మీరా, బిల్లిపాడు గ్రామ ప్రజలు కాంగ్రెస్ నాయకులు మరియు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని పాలాభిషేకం చేశారు.





# నిభందనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు



**గార్ల, నవభూమి,మే 26:** విత్తనాల విక్రయాల డీలర్లు ప్రభుత్వ నిబంధనలు విధించాలని పాటించాలని, అతిక్రమిస్తే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని వ్యవసాయ శాఖ మహబూబాబాద్ ఏ డి ఏ శ్రీనివాస రావు హెచ్చరించారు. గార్ల రైతు వేదిక లో సోమవారం నిర్వహించిన డీలర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ డీలర్లు ప్రభుత్వ అనుమతి పొంది ఉండాలని, స్టాక్ బోర్డు ఏర్పాటు చేసి విత్తనాలను కొనుగోలు చేసిన ప్రతి రైతుకు బిల్లు అందించి రైతు సంతకం తీసుకోవాలని సూచించారు. గడువు ముగిసిన, విడిగా విత్తనాలు అమ్మకాలు జరిపిన చర్చలు తీసుకుంటామన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరలకంటే అధిక రేట్లకు విక్రయాల జరుపుతున్నట్లు ఫిర్యాదు లొస్తే తీవ్ర స్థాయిలో చర్యలు తీసుకుంటామని శ్రీనివాస రావు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గార్ల వ్యవసాయ శాఖాధికారి కె రామారావు, తహశీల్దార్ శారద, గార్ల ఎస్ఐ రియాజ్ పాష, గార్ల టెక్నికల్ ఏ ఓ రాజు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ డాక్టర్లు ల్యాబ్ అసిస్టెంట్లతో ప్రత్యేక సమావేశం

■ ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి. బి రాహుల్





**భద్రాచలం మే 26 నవభూమి ప్రతినిధి:** మారుమూల ఆదివాసి గిరిజన గ్రామాల నుంచి భద్రాచలం ఏరియా ఆసుపత్రికి వచ్చే రోగులకు వివిధ టెస్టులు మరియు స్కానింగ్, ఎక్సరేలు తీయించుకోవడానికి ప్రైవేట్ ల్యాబ్ లకు పంపించడం వలన అర్హత లేని ల్యాబ్ అసిస్టెంట్లతో టెస్టులు చేయించి అధిక ధరలు వసూలు చేస్తున్నట్లు మా దృష్టికి వచ్చిందని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ అన్నారు. సోమవారం నాడు సాయంత్రం ఐ టి డి ఏ సమావేశం మందిరంలో భద్రాచలంలోని ప్రైవేట్ డాక్టర్లతో మరియు ల్యాబ్ అసిస్టెంట్లతో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏజెన్సీ ఏరియాలోని మార్మూల ఆదివాసి గిరిజన గ్రామాల నుండి ఎక్కువ శాతం నిరుపేదలైన గిరిజనులు ఏరియా ఆసుపత్రికి వస్తూ ఉంటారని వారికి వివిధ రకాల టెస్టుల కోసం ప్రైవేట్ ల్యాబ్ లకు వస్తూ ఉంటారని వారి అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకొని అర్హత లేని ల్యాబ్ అసిస్టెంట్లకు వివిధ రకాల టెస్టులు చేసి అధిక ధరలు వసూలు చేస్తున్నట్లు వివిధ కథనాలు వినిపిస్తున్నాయని అందుకు ప్రైవేట్ ల్యాబ్ లు నిర్వహించేవారు గిరిజనుల నుండి మినిమం ఛార్జీలను మాత్రమే వసూలు చేయాలని అలాగే వివిధ రకాల టెస్టులకు మరియు ఐసీయూలో బెడ్ చార్జెస్, ఇతర రకాల టెస్టులకు సంబంధించిన బోర్డులు ఏ టెస్ట్ కి ఎంత చార్జీ వసూలు చేస్తారో రేట్ల ప్రకారం ల్యాబ్ ముందు డిస్ప్లే చేయాలని, అర్హత కలిగిన ల్యాబ్ అసిస్టెంట్లు మాత్రమే వివిధ రకాల టెస్టులు నిర్వహించేలా చూడాలని, ప్రైవేట్ ఆసుపత్రి నిర్వహించే డాక్టర్లు బయో మెడికల్ వేస్ట్ మేటీరియల్ ప్రతిదీ డంపింగ్ యార్డులలో వేస్తున్నారని ఇకముందు అలా జరగకుండా చూడాలని, త్వరలో గ్రామపంచాయతీ అధికారులు, వైద్య శాఖ అధికారులతో ఒక బృందాన్ని సర్వే చేయడానికి నియమిస్తున్నామని, ప్రతి ఒక్కరు బయో మెడికల్ వేస్టేజ్ ని ఇష్టం వచ్చినట్టు ఎక్కడబడితే అక్కడ వేయకుండా చూడాలని, నిబంధనలు అతిక్రమించిన డాక్టర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రతివారం నర్సింగ్ పూర్తిచేసిన బాలికలు జీవనోపాధి కల్పించడానికి దరఖాస్తులు పెట్టుకుంటున్నారని అర్హత ఉన్నవారికి మీ ఆసుపత్రులలో నియమించి వారికి జీవన భృతి కల్పించాలని ముఖ్యంగా పి వి టి జి గ్రామాలలో నర్సింగ్ శిక్షణ తీసుకున్న విద్యార్థులు ఉన్నారని తప్పకుండా ప్రైవేట్ డాక్టర్లు వారికి జీవనోపాధి కల్పించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వ మరియు ప్రైవేటు ఆస్పత్రికి డెలివరీకి వచ్చే గర్భిణీలు కానీ పేషెంట్లు కానీ డాక్టర్లు చెప్పిందే వింటారని వారికి అర్థమయ్యే రీతిలో తగిన సూచనలు సలహాలు ఇచ్చి గర్భిణీలకు నార్మల్ డెలివరీ అయ్యేలా చూడాలని, రోగులకు సరియైన వైద్య చికిత్సలు చేయాలని, ప్రస్తుతం భద్రాచలంలో 14 మంది ఆర్ఎంపీ డాక్టర్లు పనిచేస్తున్నారని, చర్ల మండలంలో అధికంగా ఉన్నట్లు మా దృష్టికి వచ్చిందని, ఆర్ఎంపీ డాక్టర్లు వారి తహతకు మించి వైద్యం చేయకూడదని, మీ దగ్గరకు వచ్చే గిరిజనుల వద్ద అధిక చార్జీలు వసూలు చేయకూడదని, నిబంధనలకు మించి అధిక చార్జీలు వసూలు చేసే ఆర్ఎంపీ డాక్టర్లపై తప్పకుండా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏడీఎంహెచ్వో డాక్టర్ చైతన్య, ఏరియా ఆసుపత్రి పర్యవేక్షకుడు రామకృష్ణ, ఐఎంఏ ప్రెసిడెంట్ డాక్టర్ సుదర్శన్, డాక్టర్ రమేష్ చంద్ర, డాక్టర్ స్పందన, ప్రోగ్రాం అధికారి రాము, ప్రైవేట్ ల్యాబ్ యూనియన్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# షెడ్యూల్ ప్రాంత ఉద్యోగాల రక్షణకోసం 29 శాఖల జీవోలు చట్టం చేయాలి

■ ట్రైబల్ అడ్వైజర్ కమిటీ తీర్మానం కోసం ఆదివాసీ ఎమ్మెల్యేలు కృషి చేయాలి

■ ఆదివాసీ సంఘాల రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తల వెల్లడి





**గుండాల మే 26 నవభూమి:** ఆదివాసీ సంఘాల ఉద్యోగ సంఘాల అత్యవసర సమావేశం ఆదివాసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొప్పుల రవి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో తుడుందెబ్బ, తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం, ఆదివాసీ గిరిజన అభ్యుధయ సంఘం, ఆదివాసీ మహిళా సంఘం, ఆదివాసీ టీచర్స్ పెడరేషన్, ఆదివాసీ టీచర్స్ అసోసియేషన్, ఏఈడబ్ల్యూసిఈ, యూటిఎఫ్, ఎయస్ యు, నాయకపోడ్ సేవ సంఘం, పోడు దెబ్బ, తదితర సంఘాలు హాజరైనాయి. ఐదో షెడ్యూల్ భూభాగంలో ఐటీడీఏ పరిధిలో జరగాల్సిన ఉద్యోగ నియామకాలు,ప్రమోషన్, ట్రాన్స్ఫర్ లు తెలంగాణ రాష్ట్రం వచ్చాక తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ తదితర బోర్డులు జనరల్ రిక్రూట్మెంట్ ఇచ్చి షెడ్యూల్ ప్రాంతంలో ఉన్న డిపార్ట్మెంట్ 29 శాఖల ప్రత్యేక జీవోలను తుంగలో తొక్కి ఆదివాసి నిరుద్యోగులకు అన్యాయం చేస్తున్నాయని మండిపడ్డారు. జీవో నెంబర్ 3 సుప్రీం కోర్ట్ లో కొట్టుడు పోయింది అన్న నెపంతో పూర్తిగా ఆదివాసీల ఉద్యోగాలను జనరల్ అభ్యర్థుల చేత ఏవిధంగా భర్తీ చేస్తారని అన్నారు. భారత రాజ్యాంగంలో ఐదో షెడ్యూల్ అమలులో ఉంది అని సంగతి ప్రభుత్వానికి తెలియదా అని మండిపడ్డారు. ఆదివాసి ఎమ్మెల్యేలు మంత్రులు గిరిజన సలహా మండలి నిర్వహించి అసెంబ్లీలో తీర్మానం చేసి షెడ్యూల్ ప్రాంత ఉద్యోగాలన్నీ చట్టం చేయవలసిన బాధ్యత ఉంది అని అన్నారు నూతన జోనల్ విధానం అనేది షెడ్యూల్ ప్రాంతంలో రాజ్యాంగ విరుద్ధమని దానిని మైదాన ప్రాంతంలోని ఇంప్లిమెంటేషన్ చేయాలని షెడ్యూల్ ప్రాంతాన్ని ప్రత్యేక ప్రాంతముగా చూడాలని అన్నారు. తెలంగాణ రాకముందు ఐటిడిఏ ల బడ్జెట్ 100 కోట్లకు పైన ఉండేదని నేడు 10 కోట్లకు లేదని అన్నారు 100 కోట్ల బడ్జెట్లు విడుదల చేస్తూ తీసివేసిన శాకలన్నిటి తిరిగి పునర్నిర్మానం చేయాలని డిమాండ్ చేశారు. సింగిల్ లైన్ అడ్మినిస్ట్రేషన్ ప్రకారం కల ఐటిడిఎ పరిధిలోనే షెడ్యూల్ ప్రాంతంలో ఉన్న అన్ని శాఖలు పనిచేయాలని పేర్కొన్నారు కలెక్టర్ అజమాయిసి ఉండదు అని అన్నారు. ఈ హక్కుల కోసం మళ్లీ అన్ని ఆదివాసి సంఘాలను ఐక్యం చేయడానికి మే 31న గిరిజన భవన్ లో రెండవ దఫా సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు తదుపరి జూన్ చివరి వారంలో భారీ బహిరంగ సభను గోదావరి పరివహక ప్రాంత ఆదివాసీల గోస పేరిట ఉమ్మడి ఖమ్మం వరంగల్ కరీంనగర ను కలుపుకొని కొమరం భీమ్ స్టేడియంలో ఏర్పాటు చేయనున్నట్టు పేర్కొనారు. కాంగ్రెస్ పార్టీ టిఆర్ఎస్ పార్టీ బిజెపి పార్టీ షెడ్యూల్ ప్రాంత ఉద్యోగాల పట్ల తమ వైఖరిని కూడా స్పష్టం చేయాలని సవాల్ విసిరారు. ఈ సమావేశంలో తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మహిపతి అరుణ్ కుమార్ ప్రధాన కార్యదర్శి పోడం బాబు యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గొప్ప సమ్మరావు తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర సభ్యులు జెజ్జరి దామోదర్ జిల్లా అధ్యక్షులు దుగ్గి చిరంజీవి గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు ముద్దబోయిన రవి నాయక పోడు సేవ సంఘం జిల్లా అధ్యక్షుడు గుండ్ల రాజు పోడు దెబ్బ కాపుల సమ్మయ్య యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు పొడెం సమ్మయ్య ఏటిఏ జిల్లా అధ్యక్షులు ఇరుప బాలాజీ ఏటీఎం జిల్లా అధ్యక్షులు డాక్టర్ మహిపతి సంతోష్ కుమార్ చంద్రకళ ఉద్యోగ సంఘం మహిళా అధ్యక్షురాలు పీరీల చంద్రకళ ఆదివాసి మహిళా సంఘం నాయకురాలు అరేము సత్యవతి రాష్ట్ర ఆదివాసి విద్యార్థి సంఘం ప్రధాన కార్యదర్శి గణేష్, కన్నయి గూడెం మండల అధ్యక్షులు గుండ్ల పాపారావు తదితరులు పాల్గొన్నారు

## గిరిజన ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ కళాశాలలో స్పాట్ అడ్మిషన్ కౌన్సిలింగ్

**భద్రాచలం మే 26 నవభూమి ప్రతినిధి:** ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని గిరిజన సంక్షేమ ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ కళాశాలలలో 2025-26 విద్యా సంవత్సరానికి గాను మొదటి సంవత్సరం జూనియర్ ఇంటర్ 302 సీట్ల భర్తీ కొరకు స్పాట్ కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగిందని భద్రాచలం ఈ ఎం ఆర్ ఎస్ కళాశాల ప్రిన్సిపాల్ వందనాబీ దాస్ అన్నారు. సోమవారం నాడు భద్రాచలం ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ కళాశాలలో భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి బి.రాహుల్ ఆదేశాను సారం ఈ ఎం ఆర్ ఎస్ కళాశాలల కన్వీనర్ నాగేశ్వరరావు, ఆర్.సి.ఓ అరుణ కుమారి ఆధ్వర్యంలో వివిధ కోర్సులకు విద్యార్థిని, విద్యార్థులు 302 సీట్లకు గాను 577 మంది విద్యార్థినీ, విద్యార్థులు తమ తల్లిదండ్రులతో స్పాట్ కౌన్సిలింగ్ కు హాజరు అవ్వగా ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు ఖాళీగా ఉన్న 302 సీట్లను మెరిట్ ప్రకారము విద్యార్థినీ విద్యార్థులను పిలిచి వారు ఎంపిక చేసుకున్న ఈ ఎం ఆర్ ఎస్ కళాశాలలో ఎంచుకున్న గ్రూపుల ప్రకారము పారదర్శకంగా కౌన్సిలింగ్ ద్వారా భర్తీ చేయడం జరిగిందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో విజయ్ కుమార్ ములకలపల్లి, సంజయ్ మల్కర్ గండుగులపల్లి, ప్రశాంత్ జిత్ పాల్వంచ, నితిన్ సింగ్ గుండాల, విజయేంద్ర సింగ్ దుమ్ముగూడెం ఈఎంఆర్ ఎస్ కళాశాలల ప్రిన్సిపాల్ లు, వివిధ కళాశాలల లెక్చరర్స్, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.





## అక్రమ మద్యాన్ని తరలిస్తున్న వ్యక్తిని అదుపులో తీసుకున్న ఇల్లందు సీఐ

**ఇల్లెందు మే 26 నవభూమి ప్రతినిధి:** సోమవారం సాయంత్రం ఐదు గంటలకు ఇల్లందు పోలీసు సీఐ బత్తుల సత్యనారాయణ ఆధ్వర్యంలో మహబూబాద్ రోడ్ లో ఉన్న చెక్ పోస్ట్ వద్ద వాహనాలు తనిఖీ చేయుచుండగా మహబూబాబాద్ నుండి ఇల్లందువైపు వస్తున్న ఎర్టిగా వెహికల్ నెంబర్ టిఎస్ 28 ఎం 7477 వావానమును ఆపి తనిఖీ చేయగా వాహనంలో అక్రమ మద్యం బాటిల్స్ ఉన్నాయి. వాటిని తనిఖీ చేయగా ఇంపీరియల్ బ్లూ ఆరు బాక్సులు, ఎంసీ విస్కీ 4 బాక్సులు, రాయల్ స్టాగ్ క్వాటర్ బాక్స్ ఒకటి, మెన్షన్ హౌస్ బ్రాందీ బాక్సులు ఏడు, ఆఫీసర్ ఛాయిస్ బాక్సులు 5, నాకౌట్ బీర్ బాక్సులు ఐదు, కింగ్ ఫిషర్ బీర్ బాక్సులు ఐదు, కింగ్ ఫిషర్ స్ట్రాంగ్ బీర్ బాక్సులు 16, 5000 బీర్ బాక్స్ లు 5, డీకే క్వార్టర్ 192 బాటిల్స్ , విడిగా ఉన్న మ్యాన్షన్ హౌస్ 20 క్వాటర్ బాటిల్స్, రాయల్ స్టాగ్ క్వార్టర్ బాటిల్స్ 10, ఇంపీరియల్ బ్లూ క్వార్టర్ బాటిల్స్ 20 .బాక్సులను స్వాధీన పరచుకొని పోలీస్ స్టేషన్కు తీసుకొని వచ్చి బోడ బాలాజీ( 34 )వ్యాపారం పీకే వన్ సెంటర్ మణుగూరు కి చెందిన వ్యక్తిపై కేసు నమోదు చేయనైనది. వీటి విలువ సుమారు 3,07,200 గా ఉంది




## సిపిఐ ఆధ్వర్యంలో అశ్వరావుపేట పట్టణ కౌన్సిల్ సమావేశం

**అశ్వారావుపేట టౌన్ మే 26 నవభూమి:** సిపిఐ పట్టణ పార్టీ నిర్మాణం, మున్సిపాలిటీ ఎలక్షన్స్ లో సిపిఐ పార్టీ కార్యాచరణ, ప్రజా సంఘాల సభ్యత్వం. అశ్వరావుపేట మున్సిపాలిటీగా అవతరించిన తర్వాత భారత కమ్యూనిస్టు పార్టీ పట్టణ కమిటీని ఫిబ్రవరి 2025 న ఏర్పాటు చేయడం జరిగింది. 58 సభ్యులతో కూడిన పట్టణ కౌన్సిల్ కు సోమవారం మొదటి కౌన్సిల్ సమావేశం టౌన్ సెక్రటరీ నూకవరపు విజయ్ కాంత్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న నియోజకవర్గ కార్యదర్శి సయ్యద్ సలీం మాట్లాడుతూ పట్టణ కౌన్సిల్లో ఉన్న ప్రతి ఒక్క సభ్యుడు పార్టీ నిర్మాణానికి కృషి చేయాలని అన్నారు. వివిధ శాఖలలో ఉన్న శాఖా కార్యదర్శులు వారి శాఖలలో పార్టీ సభ్యత్వాన్ని పెంచే విధంగా పని చేయాలని అదేవిధంగా ప్రజలతో మమేకమై పనిచేస్తూ వారి శాఖలలో ఉన్న ప్రజా సమస్యలను పరిష్కరించే దిశగా పనిచేయాలని,పరిష్కారం కానిపక్షంలో సిపిఐ పట్టణ కమిటీ దృష్టికి తీసుకురావాలనీ ఆయన అన్నారు. వచ్చే పంచాయతీ మరియు మునిసిపల్ ఎలక్షన్స్ లో మన అభ్యర్థులను గెలిపించుకునే దిశగా మన అడుగులు ఉండాలని ఆయన అన్నారు. మునిసిపాలిటీ పంచాయితీ ఎలక్షన్స్ సమీపిస్తున్న తరుణంలో ప్రతి కార్యకర్త, కౌన్సిల్ సభ్యుడు బాధ్యతగా పనిచేసి ఎన్నికలకు సమాయత్తం కావాలి అన్నారు. సిపిఐ మండల కార్యదర్శి గన్నిన రామకృష్ణ మాట్లాడుతూ ప్రతి ఒక్క కౌన్సిల్ సభ్యుడు ఐక్యమత్యంతో గొడవలు పడకుండా పార్టీని ముందుకు నడిపించడానికి పనిచేయాలని అన్నారు. ఏఐటీయూసీ మండల కార్యదర్శి పటాన్ జలాల్ మాట్లాడుతూ సిపిఐ పార్టీకి ఎంతో చరిత్ర ఉందని, ఎంతోమంది నాయకులు ప్రజా శ్రేయస్సు కోసం ఎన్నో పోరాటాలు చేసి అసువులు బాసారని. వారి స్ఫూర్తితో నూతన నాయకత్వం పనిచేయాలని ఆయన అన్నారు. సిపిఐ పట్టణ కార్యదర్శి




నూకవరపు విజయ్ కాంత్ మాట్లాడుతూ పట్టణ కౌన్సిల్లోని సభ్యులందరూ పార్టీ కోసం కష్టపడి పనిచేయాలని,నూతన నాయకత్వం ఉత్సాహంతో పనిచేసి పార్టీని మరింత ముందుకు నడిపించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమానికి సిపిఐ అశ్వరావుపేట పట్టణ కార్యదర్శి నూకవరపు విజయ్ కాంత్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి సయ్యద్ సలీం, మండల కార్యదర్శి గన్నిన రామకృష్ణ, అశ్వరావుపేట పట్టణ కార్యదర్శి నూకవరపు విజయకాంత్, ఏఐటియుసి మండల కార్యదర్శి పటాన్ జలాల్,డివిజన్ కమిటీ సభ్యులు జోగిరాజు, పట్టణ సహాయ కార్యదర్శిలు సయ్యద్ జాకీర్, జక్కం బలరాం మరియు పట్టణ కౌన్సిల్ సభ్యులు, ప్రజాసంఘాల నాయకులు చీపుర్ల సత్యవతి, గద్దా సూర్య కుమారి, షేక్ రసూల్ బి, చల్లా రమాదేవి, బద్దె రమాదేవి పాల్గొన్నారు.

## సైబర్ నేరస్తుల అరెస్టు

**ఖమ్మం, క్రైం, నవభూమి, మే 26 :** ఆన్ లైన్ లో ట్రేడింగ్, ఇన్వెస్ట్మెంట్ లో డబ్బులు పెడితే ఎక్కువ లాభాలు వస్తాయని నమ్మించి, సుమారు 1.62 కోట్ల రూపాయలు మోసం చేసిన కేసులో ముగ్గురు వ్యక్తులను ఖమ్మం సైబర్ క్రైమ్ పోలీసులు ఆంధ్ర లోని విజయవాడలో అరెస్టు చేసినట్లు ఖమ్మం పోలీస్ కమిషనర్ సునిల్ దత్ తెలిపారు. కేసు వివరాలలోకి వెళితే ఖమ్మం జిల్లాలోని బోనకల్ మండలానికి చెందిన సాఫ్ట్ వెర్ ఇంజనీర్ కి ఫోన్ చేసి ఆన్లైన్ లో ట్రేడింగ్, ఇన్వెస్ట్మెంట్ చేస్తే అధిక లాభాలు వస్తాయని ఆశచూపి వాట్సప్, ట్రేడింగ్ లింకుల ద్వారా సుమారు 1.62 కోట్ల రూపాయలు ఇన్వెస్ట్మెంట్ చేసి మోసపోయిన కేసులో కొంత డబ్బు అకౌంటికి వెళ్ళిన షేక్ సుభాని అరెస్టు చేసి విచారించగా తను ఇంకో ఇద్దరు దాసరి సునీల్ కుమార్, సుదలగుంట్ల సాయిక్రిష్ణలు కలిసి నేరం చేసినట్లు ఒప్పుకున్నాడు. అట్టి ముగ్గురిని ఎన్టిఆర్ జిల్లా విజయవాడలో అరెస్ట్ చేసినట్లు తెలిపారు. ముగ్గురు నిందుతులను ఖమ్మం సైబర్ క్రైం కోర్టులో హాజరు పరిచి రిమాండ్ కి తరలించినట్లు తెలిపారు. ఈ కేసు విచారణలో ముఖ్య పాత్ర వహించిన సైబర్ క్రైం డి.ఎస్పీ సిహెచ్.ఆర్.వి ఫణిందర్, ఇన్స్పెక్టర్ యాసీన్ అలీ, ఎస్సై లు రంజిత్ కుమార్, విజయ్ కుమార్, సైబర్ క్రైం పోలీస్ స్టేషన్ సిబ్బందిని ఖమ్మం పోలీస్ కమిషనర్ అభినందించారు.



## స్థానిక సంస్థల ఎన్నికలలో సిపిఎం గెలుపే లక్ష్యంగా కృషి చేయాలి




**ఎర్రుపాలెం,నవభూమి,మే 26:**రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధపడుతున్నట్లుగా కనబడుతుందని స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఎం పార్టీ అభ్యర్థుల గెలిపే లక్ష్యంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని సిపిఎంమధిర నియోజక వర్గం కార్యదర్శి మడుపల్లి గోపాలరావు పిలుపునిచ్చారు.మండల కేంద్రంలోని రామిశెట్టి పుల్లయ్య భవన్ లో మండల సమావేశం గామాసుజోగయ్య అధ్యక్షతన సోమవారంనిర్వహించారు.ఈ సందర్భం గా గోపాలరావు మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థలను దృష్టిలో పెట్టుకొని గ్రామ పంచాయతీ పెండింగ్ బిల్లులకు నిధులు విడుదలచేశారని,త్వరలోఎన్నికలు రాను న్న సంకేతాలుకనిపిస్తున్నాయని అన్నారు. కవితతనతండ్రికి రాసినలేఖతో బిఆర్ఎస్ పార్టీలో కల్లోలం రేపుతుందని,పార్టీలో లుకలుకలు బయటపడ్డాయనిఅన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీలో ఇస్తానన్న ఆరు గ్యారెంటీలు అమలు పరచలేక చతికిల పడిపోయిందని విమర్శించారు. పహల్గాం పర్యాటకులపై జరిపిన ఉగ్ర దాడిని బీహార్ ఎన్నికసభలో తీవ్రవాదాన్ని తుద ముట్టిస్తానని చెప్పడం,దానిని ఎన్నిక లప్రచారసభగామోడీవాడుకుంటున్నారని విమర్శించారు.పాకిస్తాన్ కి సరైన రీతిలో జవాబు చెప్పడంలో ప్రధానమంత్రి మోడీ విఫలమయ్యారని అన్నారు.అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చెబితే కాల్పులు విరమ ణచేసేందుకుమోడీఎందుకుఒప్పుకున్నారో బహిరంగంగా తెలపాలని ప్రశ్నించారు. ఉగ్రవాదులను సమర్ధవంతంగా భారత ప్రభుత్వంఎదురుకోలేకపోయిందనిఅన్నారు.మన దేశ వ్యవహారాలలో జోక్యంచేసు కోవడానికి ట్రంప్ ఎవరనిప్రశ్నించారు.మన దేశంలో ఐఫోన్ పరిశ్రమఏర్పాటుచేయటా నికివీలులేదని ట్రంపు హెచ్చరిస్తున్నారని దిగుమతి సుంకాలపన్నులు పెంచుతానని భయపెడుతున్నారనిఅన్నారు.పరిశ్రమలు స్థాపిస్తే నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు లభిస్తాయని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దివ్వెల వీరయ్య, పార్టీ మండల కార్యదర్శి మద్దాల ప్రభాకర్ రావు,మండల కమిటీ సభ్యులు సగుర్తి సంజీవరావు,గొల్లపూడి కోటేశ్వరావు,ఆంగోతు వెంకటేశ్వర్లు,షేక్ లాల,మేడగాని తిరుపతిరావు,షేక్ నాగుల మీరా,దూదిగ బసవయ్య,డివైఎఫ్ఐ మండల అధ్యక్షుడు వీరాంజనేయులు, తరుణ్,సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జవాన్లు, దేశ ప్రధానికి కృతజ్ఞతలు తెలుపుతూ శిల్పారెడ్డి ఆధ్వర్యంలో సింధూర్ యాత్ర

## ర్యాలీలో పాల్గొని రాష్ట్ర మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు బానోత్ విజయలక్ష్మి




**ఖమ్మం మే 26 నవభూమి ప్రతినిధి:** ఆపరేషన్ సింధూర్ కు మద్దతుగా ఖమ్మం పట్టణంలో ఆదివారం బిజెపి రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు శిల్పారెడ్డి ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు.జాతీయ జెండాలు చేతబట్టి మహిళా శక్తికి వందనం మహిళా సింధూర యాత్ర పేరిట ఈ కార్యక్రమం నిర్వహించారు. పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు. భారత్ మాతాకీ జై మోడీ నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. భారతదేశంలో 26మంది మహిళల సిందూరాన్ని తుడిచి పైశాచిక ఆనందాన్ని పొందిన ఉగ్రవాదులకు ఆపరేషన్ సిందూర్ పేరుతో ఇదే దేశ నారీమణులు, ఆర్మీ అధికారులు కల్నల్ సోఫియా,కమాండ్ వ్యోమికా సింగ్ల రూపంలో చుక్కలు చూపించారని బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు శిల్పారెడ్డి పేర్కొన్నారు. ర్యాలీ బిజెపి ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు బానోత్ విజయలక్ష్మి, రాష్ట్ర మహిళా మోర్చా జనరల్ సెక్రెటరీ అరకల సుధా, ప్రోగ్రాం కన్వీనర్ సన్నే ఉదయ్ ప్రతాప్, బండారు నరేష్, నకరికంటి వీరభద్రం, విజయ రెడ్డి, దొడ్డ అరుణ, పమ్మి అనిత, నీరుకొండ ఉశా రాణి, శ్రీరామనేని మణి, మంద సరస్వతి, రజినీ రెడ్డి, సురేఖ, కనగంటి నాగమణి, దార్ల మల్లేశ్వరి, శిరీష తదితరులు పాల్గొన్నారు.

# వైఎన్ఎస్ఏ సర్టిఫికెట్ అందుకున్న సుగుణారావు

## పలువురి అభినందనలు



**కొత్తగూడెం మే 26 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి జిల్లాలో ఆక్యుపంచర్, ఆక్యుప్రెషర్ సైన్స్ డ్రగ్లెస్ థెరపీలో హీలర్ గా అంచలంచలుగా ఎదుగుతున్న హెచ్ఆర్ జి. సుగుణారావు వై.ఎన్.ఎస్.ఏ కోర్సు పూర్తి చేసి మరో సర్టిఫికెట్ ని అందుకున్నాడు. ఆదివారం సాయంత్రం హైదరాబాదు ఉస్మానియా యూనివర్సిటీ క్యాంపస్ లో జరిగిన ప్రకృతి ఆరోగ్య మహాసభలలో ఈ సర్టిఫికెట్ను అందుకున్నట్లు ఆయన సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. సిద్ధార్థ ఆరోగ్య కేంద్రం నిర్వాహకుడు, తూమాట్ల వెంకన్న ఆధ్వర్యంలో ప్రముఖ ట్రైనర్ డాక్టర్ ఎస్ చెన్న అప్పారావు నేచరల్ హీలింగ్ సెంటర్ ద్వారా యమమోటో న్యూ స్కాల్ ఆక్యూపంచర్( వై ఎన్ ఎస్ ఏ) బేసిక్ అండ్ అడ్వాన్స్ కోర్సులు పూర్తిచేసి ఈ సర్టిఫికెట్ ను డా.అనిల్ కుమార్, డా.ఆరూరి సుధాకర్, పర్యావరణవేత్త పద్మా రెడ్డి, ఆర్ట్స్ కళాశాల వైస్ ప్రిన్సిపల్ కొండా నాగేశ్వరరావు, ఎం. నరసయ్య, కల్లెం శ్రీనివాస్ రెడ్డి, లింగయ్య, అర్జున్ రావుల చేతుల మీదుగా సర్టిఫికెట్ ను అందుకున్నాడు. కాగా ఆయన్ను కొత్తగూడెంలోనే ప్రకృతి ఆశ్రమం నిర్వాహకులు ప్రముఖ కవి జయరాజు, సభ్యులు డా.బి. కృష్ణయ్య, పర్యావరణవేత్త మొక్కల వెంకటయ్య, మన్ కీ బాత్ మొక్కల రాజశేఖర్, మహమ్మద్ ముస్తఫా, సింగరేణి ఏజీఎం గోనే శ్రీకాంత్, కె హెచ్ ప్రసాద్, సీనియర్ పాత్రికేయులు తుమ్మలపల్లి ప్రసాద్, ప్రముఖ సింగర్ వెంకట ముత్యం లు అభినందించారు.



# సహకార సంఘాల ద్వారా జీలుగు విత్తనాలు పంపిణీ

**ఎర్రుపాలెం నవభూమి మే 26:** మండల పరిధిలోని ఎర్రుపాలెం,రాజుపాలెం,పెద్ద గోపవరం తక్కెళ్ళపాడు సహకార సంఘాల ద్వారా రైతులకు జీలుగు పచ్చిరొట్ట విత్తనాలను సోమవారం అందించారు.మండల పరిధిలోని తక్కెళ్ళపాడు పీఏసీఎస్ నందు రైతులకు వరి,జీలుగు విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు ప్రారంభించారు.తెక్కెళ్ళపాడు పిఏసిఎస్ పరిధిలోని గ్రామాల రైతులకువరి,జీలుగు విత్తనాలు,ఎర్రుపాలెం,రాజుపాలెం,పెద్ద గోపవరం సహకార సంఘాలలో జీలుగు విత్తనాలుపంపిణీ చేశారు.ఈ సందర్భంగా బండారు నరసింహారావు మాట్లాడుతూ వ్యవసాయఉత్పత్తిని పెంచడంలో విత్తనం ఒక కీలకమైన వనరు అని ఇతర వనరుల పనితీరు మరియు సామర్థ్యం విత్తనాల నాణ్యతపైఆధారపడి ఉంటుందన్నారు. అధికదిగుబడి సాధించడంలో నాణ్యమైన విత్తనం ముఖ్యమైన పాత్ర పోషిస్తుందని, పంట ఉత్పత్తి మరియు ఉత్పాదకతను పెంచడానికి రైతులకు నాణ్యమైన విత్త నాల సరఫరా చాలా ముఖ్యమైన అంశం అని తెలిపారు.రైతులుతమ భూములలో వేసుకునే వరి,ప్రత్తి,మొక్క జొన్న,తదితర విత్తనములను ప్రభుత్వ లైసెన్స్ పొందిన షాపుల నుండే తీసుకోవాలన్నారు.రైతు కొనే ప్రతి విత్తనానికి రసీదును తీసుకొని పంటకాలంపూర్తయ్యేవరకు తప్పనిసరి గా జాగ్రత్త చేసుకోవాలన్నారు.డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కఆదేశాలతో



రైతులకు సీజన్ కు సరిపడా విత్తనాలను సరఫరా చేస్తామని దీనివలన రసాయన ఎరువులఉపయోగంతగ్గుతుందన్నారుఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ఐలూరు వెంకటేశ్వర్ రెడ్డి,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి, సహకార సంఘ అధ్యక్షులు మూల్పూరి శ్రీనివాసరావు,వెన్నపూస కృష్ణారెడ్డి,శీలం అక్కిరెడ్డి,సిబ్బంది,నాయకులు శ్రీనివాస్రెడ్డి, గుడేటిబాబురావు,అనుమోలు వెంకట కృష్ణారావు,జానీ పాషా,దేవరకొండ శ్రీనివాసరావు,రైతులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ రాజేశ్వరికి ఆర్థిక సహాయం

**ఇల్లెందు మే 26 నవభూమి ప్రతినిధి:** ఇల్లెందు పరిధిలోని బోయ తండా పంచాయతీ సర్వే తండా గ్రామానికి చెందిన భుక్య అనుష – రాము కుమార్తెలు ఇద్దరు లావణ్య, రాజేశ్వరి ఉన్నారు. రాజేశ్వరి 8 సంవత్సరం రెండో తరగతి చదువుతుంది. స్థానిక సర్వే తండ పాఠశాలలో చదువుతుంది. తండ్రి రాము రెండు సంవత్సరాల క్రితం అనారోగ్యంతో చనిపోయాడు. తల్లి కూలినాలి చేసుకుంటూ బతుకుతుంది. ఉండడానికి కనీసం ఇల్లు కూడా లేదు. తల్లి గారి ఇంట్లో ఉండి జీవనం సాగిస్తుంది. ఈనెల గ్రామంలో బంధువుల ఇంట్లో పెళ్లికి ఖమ్మం నుంచి మేనమామ గంగవత్ మోహన్ అతని భార్యతో కలిసి ఖమ్మం నుండి ద్విచక్ర వాహనంపై వచ్చారు. తరువాత గ్రామం నుంచి వారితో కలిసి బాలిక ఈనెల 23న ఖమ్మం బయలుదేరారు. మార్గమధ్యలో తిలక్ నగర్ దగ్గర నర్సరీ పరిధిలో జరిగిన ప్రమాదంలో రాజేశ్వరితో పాటు మోహన్ కి గాయాలు అయ్యాయి. ఈ ప్రమాదంలో బాలికకి కాళ్లు రెండు చోట్ల గాయలు విరిగిపోయి తీవ్ర గాయంతో ఖమ్మం హాస్పిటల్ కిమ్స్ లో జాయిన్ చేయడం జరిగింది.



వైద్యం కోసం సర్జరీకి లక్షన్నర అవుతుందని చెప్పారు. తన వంతు సహాయంగా బానోత్ జగదీష్ కిమ్స్ వైద్యశాలలో చికిత్స పొందుతున్న రాజేశ్వరికి కుటుంబ సభ్యుల సమక్షంలో 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు.

# త్వరితగతిన సమస్యలు పరిష్కరించండి

## ■ అధికారులకు అదనపు కలెక్టర్ వేణుగోపాల్ ఆదేశం



**కొత్తగూడెం మే 26 నవభూమి ప్రతినిధి:** ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ వేణుగోపాల్ సంబంధిత అధికారులను సోమవారం ప్రజావాణి లో ఆదేశించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఎండార్స్ చేశారు. లక్ష్మీదేవి పల్లి మండలం గట్టు మల్లవరం గ్రామపంచాయతీలో నివాసం ఉంటున్న లింగం నితిక్ రెడ్డి వికలాంగుడు అయిన తనకు వికలాంగుల పింఛను మంజూరు కొరకు చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యలు నిమిత్తం డి ఆర్ డి ఓ కు ఎండార్స్ చేశారు. పాల్వంచ చెందిన జక్కుల రాము ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తు చేసుకున్నానని అన్ని అర్హతలు ఉన్నప్పటికీ తన యొక్క దరఖాస్తు తిరస్కరించారని, వికలాంగుడు అయిన తనకు వికలాంగుల కోటాలో రుణం ఇప్పించగలరని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యలు నిమిత్తం పాల్వంచ మున్సిపల్ కమిషనర్ కి ఎండార్స్ చేశారు.పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలో నివాసముంటున్న పాపురాల రామతులసమ్మ తాను రజక



కులస్తురాలని అని తాను తమ కులవృత్తి ఇస్త్రీ పనిచేసుకుంటూ తన ముగ్గురు కూతుర్లను పోషించుకుంటున్నానని, కావున ఇస్త్రీ పనిచేసుకునుట కోసం పాల్వంచ మున్సిపాలిటీ మార్కెట్ కాంప్లెక్స్ లో ఒక గదిని కేటాయించాలని కోరుతూ చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యలు నిమిత్తం పాల్వంచ మునిసిపల్ కమిషనర్ కు ఎండార్స్ చేశారు.పాల్వంచ మండలం గాంధీనగర్ లో నివాసం ఉంటున్న నడిగిరి మణికంఠ తాను హీమో ఫీలియా అనే వ్యాధితో బాధపడుతున్నానని, ఇటీవల రోడ్డు ప్రమాదంలో తన కాలి తొడ భాగం విరిగి ఇటువంటి పని చేసుకోలేకపోతున్నానని కావున తనకు వికలాంగుల పింఛన్ దరఖాస్తు చేసుకున్నందుకు సదరం సర్టిఫికెట్ మంజూరు చేయవలసిందిగా చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యలు నిమిత్తం జిల్లా వైద్యశాఖ అధికారికి ఎండార్స్ చేశారు.భద్రాచలం భగవాన్ దాస్ కాలనీలో నివాసం ఉంటున్న సోళ్ళ రత్నమ్మ తమకు అశ్వాపురం మండలం చింతిరియాల గ్రామపంచాయతీ పరిధిలోని సర్వే నెంబర్ 80/3,80/4 లలో ఎకరం మూడు గుంటల భూమి ఉన్నదని, భూమి తన పెద్ద అక్క యాదెల్లి మరియమ్మ ఉన్నది. ఆమె చనిపోయినందున తన అక్క పేరుమీద ఉన్న పట్టా భూమిని వారి పేరు మీద, వారసుల పేరు మీద పట్టా మార్పిడి చేయటం కోసం చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యలు నిమిత్తం ఈ సెక్షన్ సూపరింటెంట్ కు ఎండార్స్ చేశారు.

## స్లాబు పెచ్చులు పడిపోయిన ఎంపీడీవో కార్యాలయం





**ఎర్రుపాలెం,నవభూమి,మే26:** శిధిలావస్థకుచేరిన ఎర్రుపాలెం ఎంపీడీవో కార్యాలయంలో ఉద్యోగస్తులు భయం భయంగా విధులు నిర్వహిస్తున్నారు. ఎప్పుడు ఎక్కడ పెచ్చులు ఊడి మీద పడతాయని ఉద్యోగస్తులు భయంతో వణికిపోతున్నారు.ఎర్రుపాలెంమండల పరిషత్ కార్యాలయంలో ఆదివారం రాత్రి బిల్డింగ్ స్లాబ్ పెచ్చులు కూలిపోయాయి. రాత్రిపూట కావడం,ఎవ్వరూ లేకపోవటం తో తప్పిన ప్రమాదం.మండల పరిషత్ కార్యాలయం శిథిలావస్థకు చేరడంతో గత సంవత్సరం కార్యాలయంలో మరమ్మత్ పనులుచేయించారు.మరమ్మత్తులుచేసిన కాంట్రాక్టర్ పనులు నాణ్యత ప్రమాణాలతో చేయకపోవడంతో మరల స్లాబ్ పెచ్చులు ఊడి పడుతున్నాయి.మండల పరిషత్ కార్యాలయానికి వివిధ గ్రామాల నుండి తమఅవసరాలపై మండల ప్రజలు వస్తుంటారు.అధికారులు దీనిపై స్పందించి ఉన్నతాధికారులకు తెలిపి ఎన్నో సంవత్సరాల క్రితం నిర్మించిన బిల్డింగ్ కు మరమ్మతులు చేయించాల్సిన అవసరం ఉంది.లేకుంటే దీని స్థానంలో మరో కొత్త కార్యాలన్నీ నిర్మించాల్సి ఉంది.దీనిపై ఎంపీడీవో బి సురేందర్ ను వివరణ అడగగా భవనం స్లాబు హెచ్చులు ఊడి పడిపోయిన దృశ్యాలను ఫోటోలు తీసి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుపోతున్నామని తెలిపారు.

## ఊట్లపల్లిలో పాస్టర్స్ ఫెలోషిప్ సమావేశం

**అశ్వారావుపేట టౌన్ మే 26 నవభూమి:** పాస్టర్స్ ఫెలోషిప్ మీటింగ్ ఊట్లపల్లి గ్రామంలో పాస్టర్ గంపల జాషువా క్రీస్తు ప్రేమ మందిరంలో ఎంతో ఘనంగా జరిగింది. ఈ మీటింగ్ లో సుమారుగా 70 మంది సేవకులు పాల్గొన్నారు. రెవ మెండెం చిన్నా దేవుని వాక్యం బోధించిరి. పేద సేవకులైన పాస్టర్ జాషువా మందిరానికి ప్రెసిడెంట్ గుబ్బల సుజీవరాజు, ఒక ఫ్యాన్, గౌరవ అధ్యక్షులు వెలుగు జాకబ్ బాబు, కొందరి సేవకుల సహాయంతో మరియెక ఫ్యాన్ స్పాన్సర్ చేయటం జరిగింది. పాస్టర్ కొడమంచిలి వరప్రసాద్ గడియారం స్పాన్సర్ చేయటం జరిగింది. అలాగే బిషప్ రెవ డా పాయం స్టీవెన్ దొర పేద సేవకులైన ఇద్దరికీ హెల్మెట్స్ స్పాన్సర్ చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ గుబ్బల సుజీవరాజు వైస్ ప్రెసిడెంట్ కె వరప్రసాద్ ట్రెజరర్ జి జాషువా గౌరవ అధ్యక్షులు వెలుగు జాకబాబు సలహాదారులు ఎన్ సత్యం బి జాషువా పిట్టల జాన్ వర్షిప్ టీం ప్రేమ్ సేవ మెండెం చిన్నా పాస్టర్ సుధాకర్ కమిటీ మెంబర్స్ ఫెలోషిప్ సేవకులు పాల్గొన్నారు.





## కరెంట్ పోయిందా వెనుతిరగాల్సిందే

### రుద్రంపూర్ పోస్టాఫీస్ తీరిది..!



**రుద్రంపూర్ మే 26 నవభూమి:** సార్.. రిజిస్టర్ పోస్ట్ చేయాలి.. కరెంట్ లేదు. డిపాజిట్ చేయాలి.. కరెంట్ లేదు వచ్చినాక రండి. ఉపాధి హామీ పైసలు కావాలి.. మిషన్ పని చేయడం లేదు. ఇది రుద్రంపూర్ పోస్టాఫీస్ సేవల తీరు. విద్యుత్ సరఫరా నిలిచిపోతే వినియోగదారులు వెనుతిరిగి వెళ్లిపోవాల్సిందే. చుంచుపల్లి మండల పరిధిలో ఉన్న పెద్ద పోస్టాఫీస్‌లో ఇది ఒకటి. దీని ద్వారా రుద్రంపూర్, గౌతమ్‌పూర్, ధన్బాద్, వనమా నగర్, త్రీ ఇంక్లైన్, బంగ్లోస్, సుమారు 4 పంచాయతీ పరిధిలోని ప్రజలు ఈ పోస్టాఫీసు ద్వారా సేవలను వినియోగించుకుంటారు. పోస్టల్ సేవలతో పాటు, డిపాజిట్లు, ఉపాధి హామీ కూలీల వేతనాలను చెల్లించేందుకు గతంలో ఇక్కడ ఒక యంత్రాన్ని ఏర్పాటు చేశారు. కానీ కొన్ని రోజులు పనిచేసిన తర్వాత యంత్రం పాడైపోవడంతో పంపించారు. ఇప్పటివరకు మళ్లీ తెప్పించలేదు. దీంతో ఉపాధి హామీ కూలీలు ఇబ్బందులు పడుతున్నారు.

## తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఆటల పోటీలు

**రుద్రంపూర్ మే 26 నవభూమి:** భద్రాద్రి కొత్తగూడెం జూన్ 2 తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భముగా జనరల్ మేనేజర్ కొత్తగూడెం ఏరియా ఎం. షాలేం రాజు ఆదేశానుసారం కొత్తగూడెం ఏరియాలోని మహిళలకు మే 26 నుండి 28 వరకు ఆటల పోటీలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా సోమవారం గౌతంపూర్, తిలక్ నగర్ సేవ మహిళలకు ఆటల పోటీలను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిజిఎం పర్సనల్, బి. శివ కేశవ రావు హాజరై ఈ ఆటల పోటీలను ప్రారంభించడం జరిగింది. ఈ పోటీలలో గెలుపొందిన మహిళలకు జూన్ 2వ తేదీన రుద్రంపూర్ ప్రగతి వనం నందు సాయంత్రం నిర్వహించబడే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో బహుమతులు ప్రధానం చేయబడునని ఈ సందర్భంగా డిజిఎం పర్సనల్, బి. శివ కేశవ రావు తెలపడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో డిజిఎం పర్సనల్ తో పాటు సీనియర్ పి.ఓ. మజ్జి మురళీ, సేవకో–ఆర్డినేటర్ సి.హెచ్. సాగర్, స్పోర్ట్స్ కో–ఆర్డినేటర్ జె. రాంబాబు, స్పోర్ట్స్ మెంబర్స్ కె.శ్రీనివాస్ రెడ్డి మరియు సేవ సెక్రెటరీ వై. అనిత మరియు సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.





## రోడ్లపై పశువులను కట్టడి చేసేదెవరు?

**కొత్తగూడెం మే 26 నవభూమి ప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వం రోడ్లపై పశువుల సంచారాన్ని అరికట్టడానికి కొత్తగా ఓ శాఖను సృష్టించాల్సిన అవసరం ఉంది. గ్రామీణ ప్రాంతల్లో ఎటూ రోడ్లపై పశువులు కట్టేస్తున్నారు. పట్టణ ప్రాంతాల్లో ఆవారగా వదిలేసిన పశు సంచారంతో వాహనదార్లకు ఇక్కట్లు తప్పడం లేదు. కొత్తగూడెం మున్సిపాలిటీలో రోడ్లపై అడ్డగోలుగా పశు సంచారం రోడ్లపై వెళ్లే వారికీ ప్రాణంతకంగా మారింది. గొల్లగూడెం రోడ్ లో రాత్రులు పశువులు ఇష్టారీతిన సంచరిస్తుంటే మీదికి దూసుకు వస్తున్నాయి.. పశువులను క్రమ శిఖనలో పెట్టడం కోసం ఓ కమిటీ నియమించాలని ప్రజలు వ్యంగంగా వ్యాఖ్యానిస్తున్నారు. ఇప్పటికైనా మునిసిపల్ అధికారులు పశు సంచారం పై దృష్టి సారిస్తారా.







## మునీర్ మృతి పాత్రికేయ రంగానికి తీరనిలోటు



**రామకృష్ణాపూర్–నవభూమి:** సీనియర్ జర్నలిస్టు ఎండీ మునీర్ కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతు హైదరాబాదులోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందడం బాధాకరమని క్యాతనపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రామిల్ల శ్రీనివాస్ అన్నారు. మునీర్ మృతి పట్ల సోమవారం క్యాతనపల్లి ప్రెస్ క్లబ్259/19 ఆధ్వర్యంలో మునీర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షులు మాట్లాడుతూ మునీర్ మరణం పాత్రికేయ రంగానికి తీరని లోటని అన్నారు.సింగరేణి కోల్ బెల్ట్ ప్రాంతంలో భూస్వాములకు, దొరల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా పోరాటాలు చేసిన గొప్ప వ్యక్తిని కొనియాడారు.ఈ కార్యక్రమంలో క్లబ్ ప్రధాన కార్యదర్శి మెరుగు నారాయణ,కోశాధికారి పరికిపండ్ల రాజు, ఉపాధ్యక్షులు తూముల భవిష్యత్, ప్రచార కార్యదర్శి రామిడి సాయి సృజన్, సంయుక్త కార్యదర్శి పోలుదాసరి శ్రీనివాస్, మామిడాల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## పెనగడప ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన డి ఎం హెచ్ ఓ డాక్టర్ ఎల్. భాస్కర్



**రుద్రంపూర్ మే 26 నవభూమి:** పెనగడప ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన డి ఎం హెచ్ ఓ డాక్టర్ ఎల్. భాస్కర్. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి డి. ఎం హెచ్ ఓ డాక్టర్ ఎల్. భాస్కర్ పెనగడప గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించారు. తనిఖీ సందర్భంగా కేంద్రంలోని పలు అంశాలను సమీక్షించారు. ముఖ్యంగా, అక్కడి సోక్ పిట్ నిర్వహణ కోసం ఏర్పాటు చేసిన నిక్షేప గడ్డ పరిస్థితిని పరిశీలించారు. అలాగే, సిబ్బంది హాజరు రిజిస్టర్‌ను పరిశీలించి వారు విధుల్లో ఉన్నత ప్రమాణాలు పాటిస్తున్నారా అనే అంశాన్ని పరిశీలించారు. అంతేకాకుండా, డాక్టర్ భాస్కర్ అక్కడి వైద్య అధికారిణి డాక్టర్ నేహా అంబ్రీన్ తో సమావేశమై, ప్రస్తుత ఆరోగ్య కార్యక్రమాల అమలుపై చర్చించారు. రాబోయే కాలంలో తలెత్తే రకాల వైరల్ వ్యాధులు, సంభావ్య వ్యాధులపై ముందస్తు చర్యల అవసరాన్ని కూడా ప్రస్తావించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య సేవల ప్రాముఖ్యతను గుర్తించి, ప్రజలకు సమర్థవంతమైన సేవలు అందించేందుకు ప్రతి ఆరోగ్య సిబ్బంది కృషి చేయాలని సూచించారు. తమ విధుల్లో నిబద్ధతతో పాటు సమాజంలో ఆరోగ్యపరమైన మెరుగుదల కోసం ముందడుగు వేయాలని పిలుపునిచ్చారు. అంతిమంగా, కేంద్రంలోని సదుపాయాల మెరుగుదల, సేవల నాణ్యత పెంపు తదితర అంశాలపై సంబంధిత అధికారులకు సూచనలు అందించారు.

## మేకల మృతితో విషాదంలో మునిగిన రైతులు

### మాజీ ఎమ్మెల్యే కందాళ దృష్టికి తీసుకెళ్ళిన బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు బెల్లం వేణు

### బాధిత రైతులను ఫోన్ ద్వారా పరామర్శించిన కందాళ

### రైతులకు నష్టపరిహారం అందేలాచూస్తామని హామీ

**ఖమ్మం రూరల్, నవభూమి, మే 26:** అధిక సంఖ్యలో మూగ జీవాలు మృతి చెందడంతో మండలంలోని ఆరెకోడు తండాలో విషాదం నెలకొంది. మేతకు వెళ్ళిన సుమారు 75 మేకలు అనుమానాస్పదస్థితిలో మృత్యువాత పడడంతో గిరిజన రైతుల పరిస్థితి అగమ్య గోచరంగా మారింది. ఒకే రోజు ఒకే ఘటనలో అధిక సంఖ్యలో మేకలు మృత్యువాత పడడంతో బాధిత రైతుల జీవనం ప్రశ్నార్థకంగా మారింది. ఈ విషయంపై ఖమ్మం రూరల్ బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు బెల్లం వేణుగోపాల్ వెంటనే స్పందించి పాలేరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు.



బాధిత రైతులతో కందాళ ఫోన్ ద్వారా మాట్లాడారు. మూగజీవాల మృతి పట్ల విచారణ వ్యక్తం చేశారు. ఈ దుర్ఘటనలో రైతులకు జరిగిన నష్టాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి నష్టపరిహారం అందేలా కృషి చేస్తామని తెలిపారు.





## హైదరాబాద్‌లో జియోస్టార్ ఎంటర్ టైన్‌మెంట్జనల్ రోడ్ షో




**ఖైరతాబాద్ మే 26 (నవభూమి ప్రతినిధి):** హైదరాబాద్: తెలుగు ప్రేక్షకులు, దక్షిణాదిలోని అడ్వర్టైజింగ్ కమ్యూనిటీకి మరింత చేరువయ్యే దిశగా జియోస్టార్ ఎంటర్ టైన్ మెంట్ తమ తొలిదశ రీజనల్ రోడ్ షోను హైదరాబాద్ లో నిర్వహించింది. ప్రాంతీయ కంటెంట్ శక్తి సామర్థ్యాలను చాటి చెప్పేందుకు, వినియోగదారుల అభిప్రాయాలను షేర్చేసుకునేందుకు, టీవీ మరియు డిజిటల్ మాధ్యమాలవ్యాప్తంగా ఆకట్టుకునే కంటెంట్ తో బ్రాండ్ లకు మరింత ప్రాచుర్యం లభించేలా చూడటంలో నెట్ వర్క్ ఏ విధంగా తోడ్పడుతోందనేది తెలియజెప్పేందుకు వివిధ నగరాలవ్యాప్తంగా నిర్వహించే కార్యక్రమాలకు జియోస్టార్ దీనితో శ్రీకారం చుట్టింది.స్థానిక సంస్కృతులు, మారుతున్న కస్టమర్ల అభిరుచుల మేరకుమేముఆకట్టుకునేస్టోరీలనురూపొందిస్తున్నాము. స్టార్ మా చానల్స్ మరియు జియోహాట్ స్టార్ లోని మా తెలుగు కంటెంట్ కి వస్తున్న ఆదరణ అనేది ప్రాంతీయంగా ఆడియన్స్ తో మేము ఏర్పర్చుకున్న పటిష్టమైన అనుబంధాన్ని ప్రతిబింబిస్తుంది. ఈ రోడ్ షోతో మా భాగస్వాములను నేరుగా కలిశాం. ప్రాంతీయ విశేషాలను పంచుకున్నాం. అలాగే జియోస్టార్ తోఒనగూరే అపరిమితమైన ప్రయోజనాల గురించి వివరించాం" అని జియోస్టార్ హెడ్(రెవెన్యూ, ఎంటర్ టైన్ మెంట్ %డ% ఇంటర్నేషనల్) అజిత్ వర్గీస్ తెలిపారు,రోడ్ షోలో భాగంగా టీవీ, డిజిటల్ మాధ్యమాలవ్యాప్తంగా నెట్ వర్క్ యొక్క కంటెంట్ వ్యూహం, పనితీరు విశేషాలు, విజయగాథలు మొదలైనవి వివరించబడ్డాయి. మార్కెట్ పై గల అవగాహన, సందర్భోచితమైన సందేశాన్ని భారీ స్థాయిలో ప్రజలకు చేరవేయడంలో జియోస్టార్ కి ఉన్న అనుభవంతో బ్రాండ్లు ఏ విధంగా గరిష్ట ప్రయోజనాలు పొందగలవనేది ఈ కార్యక్రమం తెలియజేసింది.

యాక్టర్, హెూస్ట్ శ్రీముఖి, బిగ్ బాస్ ఫేమ్ అవినాష్ స్టార్ మా ఫేమ్. ప్రభాకర్,. ఆమని,. నేత్ర, . అర్జున్ కల్యాణ్,. నిరుపమ్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.నా ప్రస్థానంలో కీలక భాగంగా నిల్చిన వారిని కలవడం నాకు ఎంతో సంతోషాన్ని కలిగించే విషయం. స్టార్ మా, బిగ్ బాస్ లాంటి షోలు హైదరాబాద్ లో వినోద సంస్కృతిని కొత్తగా తీర్చిదిద్ది, మమ్మల్ని ప్రజలకు మరింత చేరువ చేశాయి. ప్రాంతీయ కంటెంట్ ఎంత ప్రభావవంతమైనదో చూస్తుంటే అద్భుతంగా అనిపిస్తోంది' అని శ్రీముఖి తెలిపారు,జియోస్టార్ తెలుగు ఎంటర్ టైన్ మెంట్పోర్ట్ ఫోలియోలోని స్టార్ మా, స్టార్ మా హెచ్ డి, స్టార్ మా మూవీస్ ఎస్ డి మరియు హెచ్ డి, స్టార్ మా గోల్డ్, స్టార్ మా మ్యూజిక్ మరియు జియోహాట్ స్టార్ మొదలైనవి ప్రతి నెలా ప్రాంతీయంగా 90 శాతం మందికి చేరుకుంటున్నాయి. ప్రైమ్ టైమ్ లో గుండె నిండా గుడి గంటలు, కార్తీక దీపంలాంటి ఫిక్షన్ షోలతో పాటు ఇస్మార్ట్ జోడీ సీజన్ 3, కిరాక్ బాయ్స్ ఖిలాడీ గర్ల్స్ లాంటి నాన్-ఫిక్షన్ కంటెంట్ కి భారీగా వ్యూయర్ షిప్ ఉంటోంది, బిగ్ బాస్ లాంటి కంటెంట్ 7.5 కోట్ల వ్యూయర్లకు, (తెలుగు మాట్లాడే మార్కెట్లో 84 శాతం మందికి) చేరువయ్యింది, జూన్ 28న ప్రవేశపెట్టబోయే రియాలిటీ షో కుక్ విత్ జాతిరత్నాలతో ప్రోగ్రామ్ ల లైనప్ మరింత పటిష్టం కానుంది,98 శాతం టీవీ వినియోగం, పట్టణ-గ్రామీణ ప్రాంతాల్లో వినియోగాల్లో అత్యంత తక్కువ అంతరాలతో, దక్షిణాదిలో టీవీ ఏ విధంగా అగ్రస్థానంలో కొనసాగుతోందనేది వినియోగదారులపై నిర్వహించిన అధ్యయన నివేదికలో వెల్లడైంది. స్టార్ మా చానల్స్ ప్రతి నెలా తెలుగు మాట్లాడే వారిలో 90 శాతం మందికి చేరుకుంటున్నాయి, ప్రజల్లో తమ గురించి అవగాహన పెంచుకునేందుకు బ్రాండ్స్ కి ఇది విశిష్టమైన అవకాశంగా నిలుస్తుంది.24,000 గంటల పైగా తెలుగు ఎంటర్ టైన్ మెంట్ 1,800 పైచిలుకు టైటిల్స్ తో జియోహాట్ స్టార్ కు దేశంలోనే అత్యధిక స్థాయిలో తెలుగు కంటెంట్ లైబ్రరీ ఉంది. తెలుగు మాట్లాడే మార్కెట్లలో ప్రభావవంతంగా ప్రజలకు చేరువ కావాలని కోరుకుంటున్న బ్రాండ్లకు స్మార్ట్ కంటెంట్ మరియు భారీ విస్తృతి గల జియోహాట్ స్టార్ కీలక గమ్యస్థానంగా నిలవగలదు. సీఎంఆర్ షాపింగ్ మాల్, మహారాణి దాల్ మిల్, అంబికా ఆరోమా, స్నేహా ఫ్రెష్ చికెన్, కెఫే నిలోఫర్, మొదలైన బ్రాండ్లు వ్యూహాత్మకమైన, ఒక మోస్తరు పెట్టుబడులతో స్టార్ మా మరియు జియోహాట్ స్టార్ ద్వారా గణనీయంగా ప్రచార ప్రభావాన్ని దక్కించుకున్నాయి. భారీ ఫలితాలు సాధించేందుకు భారీగా ఖర్చు పెట్టాల్సిన అవసరం లేదనడానికి ఇది నిదర్శనంగా నిలుస్తుంది.

## జిల్లాలో మినిస్ట్రీ ఆఫ్ రూరల్ డెవలప్మెంట్ బృంద సభ్యుల విస్తృత పర్యటన





**కొత్తగూడెం మే 26 నవభూమి ప్రతినిధి:** జిల్లాలో మినిస్టరీ ఆఫ్ రూరల్ డెవలప్మెంట్ ఎం ఓ ఆర్ డి కేంద్ర బృందం సభ్యులు రాకేష్ కుమార్ అండర్ సెక్రటరీ ( బడ్జెట్) మరియు అమిత్ కుమార్ సెక్షన్ ఆఫీసర్ జిల్లాలోని చంద్రుగొండ మండలంలో విస్తృతంగా పర్యటించారు. నాలుగు రోజుల జిల్లా పర్యటనలో భాగంగా మొదటిరోజు బృంద సభ్యులు కలెక్టర్ జితేష్ వి పాటిల్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. సందర్భంగా కలెక్టర్ జిల్లాలో చేపడుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలు, పథకాలను బృంద సభ్యులకు వివరించారు. అనంతరం ఐ డి ఓ సి కార్యాలయంలో ఏర్పాటు చేసిన జలశక్తి కేంద్రమును బృంద సభ్యులు పరిశీలించారు. డి ఆర్ డి ఏ కార్యాలయంలో వివిధ శాఖ అధికారులతో సమావేశమై జిల్లాలో చేపడుతున్న కార్యక్రమాల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం చండుగొండ మండలం తిప్పనపల్లి, రావికంపాడు గ్రామాలలో బృంద సభ్యులు విస్తృతంగా పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా తిప్పనపల్లి గ్రామపంచాయతీ కార్యాలయాన్ని పరిశీలించి ఉపాధి హామీ పథకం వేతన దారులు, స్వయం సహాయక సంఘ మహిళలు మరియు ఎన్ ఎస్ ఏ పి పెన్షనర్లతో ముచ్చటించారు. స్వయం సహాయక సంఘాల మహిళలకు ఇంట్లో పి ఎం ఎఫ్ ఎం ఈ పథకం కింద ఏర్పాటుచేసిన ఊరగాయ తయారీ యూనిట్ను పరిశీలించారు. అనంతరం ఉపాధి హామీ పథకం కింద గ్రామపంచాయతీ పరిధిలో నిర్వహిస్తున్న నర్సరీ, అవెన్యూ తోటలు మరియు ప్రాథమిక పాఠశాలలో ఉపాధి హామీ పథకం కింద నిర్మించిన కిషన్ షెడ్ పనులను, పౌల్ట్రీ షెడ్ ను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం రావికంపాడు గ్రామపంచాయతీ పరిధిలో ఉపాధి హామీ పథకం కింద మునగ తోటల పెంపకం, పశువుల షెడ్, బృహత్ పల్లె ప్రకృతి వనాలు, నర్సరీ, కొబ్బరి గట్టు తోటల పెంపకం ను పరిశీలించి తగు సూచనలు చేశారు. ఈ పర్యటనలో డి ఆర్ డి ఓ విద్యాచందన, తదితరులు పాల్గొన్నారు.